TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

న్యాయమిత్ర న్యూస్ దినపత్రిక

నమస్తే భారత్ తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY

మన సమాజంలో జరుగుతున్న న్యాయపరమైన, చట్టపరమైన మరియు సామాజిక సమస్యలపై సందేహాలు మరియు పరిష్కారం కొరకు ఒక నిబద్ధతతో కూడిన సంబంధిత సమస్యలకు అనుభవజ్ఞులైన న్యాయనిపుణుల సహకారంతో పరిష్కార వేదికగా నమస్తే భారత్ మరియు న్యాయమిత్ర వేదికగా నిలుస్తుంది.. అలాగే ప్రభుత్వ విభాగంలో నేలకొనియున్న అన్ని సమస్యలకు పరిష్కార మార్గం చూపుతుంది. మీకు మరియు మీ చుట్టు పక్కల వారి హక్కుల ఉల్లంఘనను, మీకు జరిగిన అన్యాయం గురించి ఫిర్యాదులను మరియు వాటికీ సంబందిచిన సమాచారని, సాక్షాలతో మాకు తెలియపరచగలరు.. ..ఎడిటర్ డెస్క్ 94916 23567


మల్కాజిగిరి | సంపుటి : 01 | సంచిక : 20 | ఎడిటర్ : కందాడి మహేందర్ రెడ్డి | ఆదివారం, జూన్,21, 2026 | పేజీలు : 8 | వెల : రూ.4/-

## పీఎం కిసాన్ 23వ విడత
# నిధులు విడుదల

- 9.44 కోట్ల మంది రైతుల ఖాతాల్లోకి రూ. 18,880 కోట్లు జమ
- ప్రతి లబ్ధిదారునికి రూ. 2,000 చొప్పున ఆర్థిక సాయం

**పశ్చిమ బెంగాల్‌లోని తారకేశ్వర్ నుంచి నిధుల బదిలీ కార్యక్రమం**

- ప్రతి లబ్ధిదారునికి రూ. 2,000 చొప్పున ఆర్థిక సాయం
- వ్యవసాయ పనులతో పాటు ఇతర కుటుంబ అవసరాలకు ఈ మొత్తం రైతులకు సకాలంలో అండగా నిలుస్తుంది
- ఈ పథకం ద్వారా చిన్న, సన్నకారు రైతులకు ఏటా రూ. 6,000 చొప్పున మూడు విడతల్లో ఆర్థిక సహాయం




**న్యూఢిల్లీ,జూన్20,**
ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం-కిసాన్) పథకంలో భాగంగా 23వ విడత నిధులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం విడుదల చేశారు. పశ్చిమ బెంగాల్‌లోని హుగ్లీ జిల్లా తారకేశ్వర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన బటన్ నొక్కి, ఈ నిధులను నేరుగా రైతుల ఖాతాల్లోకి బదిలీ చేశారు. ఈ విడత కింద దేశవ్యాప్తంగా 9.44 కోట్లకు పైగా అర్హులైన రైతు కుటుంబాల బ్యాంకు ఖాతాల్లోకి మొత్తం రూ. 18,880 కోట్లకు పైగా నగదు జమ అయింది.'పీఎం కిసాన్ ఉత్సవ్ దివస్' సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమంలో, ప్రతి లబ్ధిదారునికి రూ. 2,000 చొప్పున ఆర్థిక సాయం అందింది. వ్యవసాయ పనులతో పాటు ఇతర కుటుంబ అవసరాలకు ఈ మొత్తం రైతులకు సకాలంలో అండగా నిలుస్తుందని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. 2019 ఫిబ్రవరిలో ప్రారంభమైన ఈ పథకం ద్వారా చిన్న, సన్నకారు రైతులకు ఏటా రూ. 6,000 చొప్పున మూడు విడతల్లో ఆర్థిక సహాయం అందజేస్తున్నారు. తాజా విడుదలతో కలిపి ఈ పథకం కింద ఇప్పటివరకు రూ. 4.46 లక్షల కోట్లకు పైగా నిధులను పంపిణీ చేసినట్లు అధికారులు వెల్లడించారు.ఈ విడతలో పశ్చిమ బెంగాల్‌లోని 45.35 లక్షల మంది రైతులకు రూ. 907 కోట్లు, గుజరాత్‌లోని 51.28 లక్షల మంది రైతులకు రూ. 1,025 కోట్లు అందాయి. దేశవ్యాప్త లబ్ధిదారులలో 2.18 కోట్లకు పైగా మహిళా రైతులు ఉండటం గమనార్హం. పథకం ప్రయోజనాలను సక్రమంగా పొందేందుకు రైతులు తమ ఈ-కేవైసీ ప్రక్రియను తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలని అధికారులు సూచించారు. లబ్ధిదారులు తమ పేరును జాబితాలో తనిఖీ చేసుకునేందుకు జూఎని-అయిఅ.స్త్రశీజ.అఅ వెబ్‌సైట్‌లోని 'ఫార్మర్స్ కార్నర్'ను సందర్శించవచ్చు.



# మెట్రో పెండింగ్ సమస్యలు..

- కిషన్ రెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లేఖ
- రైల్వే మంత్రితో భేటీకి ఏర్పాట్లు చేయాలని కిషన్ రెడ్డికి విజ్ఞప్తి
- అధికారులు, పత్రాలతో సమావేశానికి హాజరవుతానని వెల్లడి
- జూన్ 22, 23 తేదీల్లో ఢిల్లీ పర్యటనకు వెళ్లనున్న ముఖ్యమంత్రి


**హైదరాబాద్,జూన్20**
హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టుకు సంబంధించిన పెండింగ్ అంశాల పరిష్కారంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి సారించారు. ఈ మేరకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో సమావేశం ఏర్పాటు చేయాలని కోరుతూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి ఆయన లేఖ రాశారు. జూన్ 22, 23 తేదీల్లో తాను ఢిల్లీ పర్యటనలో ఉంటానని తెలిపారు. ఈ సందర్భంగా సంబంధిత పత్రాలతో వస్తానని, అధికారులతో కలిసి సమావేశానికి హాజరవుతానని ఆ లేఖలో పేర్కొన్నారు.ప్రధానంగా మెట్రో మొదటి దశకు సంబంధించిన ఐఆర్ఎఫ్‌సీ (ఐఆర్ఎఫ్‌సీ) నిధుల విడుదల, రెండో దశ విస్తరణకు అవసరమైన అనుమతులపై చర్చించాల్సి ఉందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్ నగరానికి మెట్రో రైలు అత్యంత కీలకమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టు అని ఆయన ఈ సందర్భంగా నొక్కిచెప్పారు. పెండింగ్ అంశాలపై త్వరితగతిన సానుకూల నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి తన లేఖలో వివరించారు.



గల్ఫ్‌కు బదులు
# అమెరికా

- పశ్చిమాసియా సంక్షోభం కారణంగా అమెరికా నుంచి భారీగా ఎల్‌పీజీ దిగుమతులు
- అధిక ధరలతో దేశీయంగా భారీగా తగ్గిన ఎల్‌పీజీ వాడకం

**ఇంటర్నెట్ న్యూస్,జూన్20**
పశ్చిమాసియాలో ఇటీవల చెలరేగిన సంక్షోభం, భారతదేశ ద్రవీకృత పెట్రోలియం గ్యాస్ (ఎల్‌పీజీ) దిగుమతి స్వరూపాన్నే మార్చేసింది. సంప్రదాయంగా గల్ఫ్ దేశాలపైనే 90 శాతం ఆధారపడిన భారత్, సరఫరాలో అంతరాయాలు ఏర్పడటంతో అమెరికా, ఇరాన్ సహా ఇతర దేశాల నుంచి దిగుమతులను గణనీయంగా పెంచుకుంది.



8వ పే కమిషన్
# కీలక దశ పూర్తి

- వినతుల స్వీకరణ పూర్తి చేసిన 8వ వేతన సంఘం

**న్యూఢిల్లీ,జూన్20,**
కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 8వ కేంద్ర వేతన సంఘం తన కార్యకలాపాలను వేగవంతం చేసింది. ఉద్యోగ, పెన్షనర్ల సంఘాల నుంచి వినతులు, మెమొరాండంలు స్వీకరించే ప్రక్రియ జూన్ 15వ తేదీతో ముగిసింది.ప్రస్తుతం ఈ డిమాండ్లను క్షుణ్ణంగా పరిశీలించే పనిలో కమిషన్ నిమగ్నమైంది.తుది సిఫార్సులు చేసే ముందు ఈ డిమాండ్లన్నింటినీ కూలంకషంగా అధ్యయనం చేయనుంది.

# అయోధ్యలో తిరుమల మోడల్..

**టీటీడీ తరహా పాలనకు నృపేంద్ర మిశ్రా ప్రతిపాదన**


**అమరావతి,జూన్20,**
అయోధ్య రామ మందిరానికి భక్తులు సమర్పించిన విరాళాల్లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలు తీవ్ర దుమారం రేపుతున్న వేళ, ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ నృపేంద్ర మిశ్రా కీలక ప్రతిపాదన చేశారు. ఆలయ నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) తరహాలో అయోధ్యలో కూడా వృత్తిపరమైన పాలనా వ్యవస్థను ఏర్పాటు చేయాలని



# హైదరాబాద్‌కు వర్ష సూచన..

- హైదరాబాద్ సహా పలు తెలంగాణ జిల్లాలకు ఉరుముల వర్ష సూచన
- నగరంలోని ఘట్‌కేసర్, ఉప్పల్, హయత్‌నగర్ ప్రాంతాల్లో ఇప్పటికే వర్షం
- ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరిక జారీ

**హైదరాబాద్,జూన్20**
తెలంగాణలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో శనివారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఆకాశం



దట్టమైన మేఘాలతో కమ్ముకోవడంతో పాటు, ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షం ప్రారంభమైంది.

# అన్నదాత సుఖీభవ

- రైతుల ఖాతాల్లోకి రూ.3,125 కోట్లు జమ చేసిన సీఎం చంద్రబాబు
- చిలకలూరిపేట నియోజకవర్గం లింగంగుట్లలో అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం
- 46.85 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి రూ.3,125 కోట్లు విడుదల



**అమరావతి,జూన్20**
రాష్ట్రంలోని లక్షలాది మంది రైతులకు ప్రభుత్వం అండగా నిలిచింది. 2026 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి పీఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ పథకం కింద తొలి విడత ఆర్థిక సాయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల చేశారు. చిలకలూరిపేట నియోజకవర్గం లింగంగుట్ల వద్ద శనివారం జరిగిన కార్యక్రమంలో ఆయన బటన్ నొక్కి 46.85 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి రూ.3,125 కోట్లను జమ చేశారు. ఈ సాయంతో ప్రతి రైతు ఖాతాలో తొలి విడతగా రూ.7,000 జమ అయ్యాయి.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి, అంతకుముందు వ్యవసాయ, ఉద్యానవన శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు.

క్రిమినల్స్‌కు
# కులం లేదు

**వైసీపీ గూండాలను తొక్కి నార తీస్తా: పవన్ కల్యాణ్ స్ట్రాంగ్ వార్నింగ్**



**అమరావతి,జూన్20,**
రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణే తమ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యమని, నేరస్తులకు కులం, మతం, ప్రాంతం వంటివి అంటగట్టి వెనకేసుకొచ్చే సంస్కృతికి చరమగీతం పాడతామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. నేరాలకు పాల్పడింది తన పార్టీ నాయకులైనా సరే ఉపేక్షించేది లేదని, పోలీసుల విధుల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ జోక్యం చేసుకోనని హామీ ఇచ్చారు.

# మాపై దుష్ప్రచారం ఆపండి

- రూ.లక్షా పదివేల కోట్ల ఆస్తులు కాపాడాం..
- హైడ్రాకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారంటూ రంగనాథ్ ఆగ్రహం
- హైడ్రాను బద్నాం చేసేందుకు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపాటు
- సిటీలో ఇప్పటి వరకు 600 ఆపరేషన్స్ పూర్తి చేశామని వెల్లడి
- తమకు రాజకీయ పార్టీలతో సంబంధం లేదన్న రంగనాథ్
- హైడ్రా ఎప్పుడూ మౌనంగా ఉండదని స్పష్టీకరణ

**హైదరాబాద్,జూన్20**
హైదరాబాద్ లో ఆక్రమణదారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్న 'హైడ్రా'పై గత కొన్ని రోజులుగా వ్యతిరేక ప్రచారం జరుగుతోందంటూ ఆ సంస్థ కమిషనర్ ఏవీ రంగనాథ్ తీవ్రంగా స్పందించారు. కొందరు పనిగట్టుకుని తమ సంస్థను బద్నాం చేయడానికి దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఈరోజు హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన హైడ్రా యాక్షన్ ప్లాన్, ఇప్పటివరకు సాధించిన విజయాలపై పక్కా లెక్కలతో క్లారిటీ ఇచ్చారుహైడ్రా కేవలం కూల్చివేతలకే పరిమితం కాలేదని, ఇప్పటివరకు సిటీలో దాదాపు 600 ఆపరేషన్స్ పూర్తి చేసి, ఆక్రమణదారుల గుప్పిట్లో ఉన్న సుమారు లక్షా పదివేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ



ఆస్తులను, చెరువులను, పార్కులను కాపాడామని రంగనాథ్ వెల్లడించారు. దోపిడీకి గురికాకుండా ఉండాలనే ఆకాంక్షతోనే ప్రత్యేక తెలంగాణ కోసం ఇక్కడి ప్రజలు కొట్లాడారని, ఆ ఆశయాలకు అనుగుణంగానే ప్రభుత్వ ఆస్తులను రక్షిస్తున్నామని చెప్పారు."రాష్ట్ర ప్రభుత్వం హైడ్రాకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చింది. మాకు రాజకీయ పార్టీలతో సంబంధం లేదు. ఎంఐఎం అయినా, అధికార కాంగ్రెస్ అయినా మాకు ఒకటే. ఫాతిమా కాలేజీ లాంటి విద్యాసంస్థలు భాగ్యనగరంలో చాలా ఉన్నాయి.

# కేసీఆర్ ప్రభుత్వంలోనే రైతులకు నిజమైన మేలు

**- షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ - రైతుబంధును ఏకకాలంలో విడుదల చేయాలి - రైతులకు యాప్ అవసరం లేదు.. ఎరువులు అందుబాటులో ఉంచాలి - వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెడితే సహించబోం - అన్ని రకాల పంటలను మద్దతు ధరతో కొనుగోలు చేయాలి - కాంగ్రెస్ హయాంలో ఎరువుల కరువు..**





**నమస్తే భారత్ షాద్ నగర్ జూన్20:** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో వ్యవసాయ రంగానికి జరిగిన మేలును తెలంగాణ రైతాంగం ఎన్నటికీ మర్చిపోదని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రైతులకు అదే స్థాయిలో మేలు చేసే విధంగా పాలన అందించాలని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ అన్నారు. రైతుబంధు, రైతు బీమా, ఉచిత విద్యుత్, సాగునీటి ప్రాజెక్టుల ద్వారా రైతులకు అండగా నిలిచిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని రైతులు ఇప్పటికీ గుర్తు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. షాద్‌నగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, వ్యవసాయ రంగానికి నాణ్యమైన, అంతరాయం లేని 24 గంటల ఉచిత విద్యుత్‌ను అందించడం వల్ల రైతులు రాత్రి వేళల్లో పొలాలకు వెళ్లే ఇబ్బందులు తప్పాయని గుర్తు చేశారు. ప్రస్తుతం నాణ్యమైన విద్యుత్ సరఫరా లేకపోవడంతో పాటు విద్యుత్ కోతలు పెరిగాయని ఆరోపించారు. రైతుబంధు పథకం ద్వారా ప్రతి ఎకరానికి ఏడాదికి రూ.10 వేల పెట్టుబడి సాయాన్ని నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం వల్ల విత్తనాలు, ఎరువుల కోసం రైతులు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సిన అవసరం లేకుండా పోయిందన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు పెట్టుబడి సాయం ఏకకాలంలో అందడం లేదని విమర్శించారు. రైతుబంధు నిధులను గతంలో మాదిరిగానే ఒకేసారి విడుదల చేయాలని డిమాండ్ చేశారు.రైతు కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు కేసీఆర్ ప్రవేశపెట్టిన రైతు బీమా పథకం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. రైతు ఏ కారణంతో మరణించినా వారి కుటుంబ సభ్యులకు వారం రోజుల్లోగా రూ.5 లక్షల బీమా సాయం అందేలా చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకం, మిషన్ కాకతీయతో పాటు పలు సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం ద్వారా బీడు భూములకు సైతం సాగునీరు అందిందని, దీంతో రాష్ట్రంలో సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగిందన్నారు. పాలమూరు, రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో అనేక లిఫ్టులను పూర్తి చేశారని, లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ పనులు పూర్తికాకపోయినా ఆ ప్రాజెక్టుకు సంబంధించిన ప్రణాళికలు, చర్యలు గత ప్రభుత్వ హయాంలోనే చేపట్టినట్లు గుర్తు చేశారు. లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు ఆలోచన కూడా కేసీఆర్‌దేనని పేర్కొన్నారు. రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేసి మద్దతు ధర కల్పించిందని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేస్తోందని, ముందస్తు ప్రణాళికలు లేకపోవడంతో కొన్ని రకాల పంటలను మాత్రమే కొనుగోలు చేస్తున్న పరిస్థితి నెలకొందని విమర్శించారు. ప్రభుత్వం అన్ని రకాల పంటలను మద్దతు ధరతో కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో మార్కెట్లకు భారీగా ధాన్యం వచ్చినా కొనుగోలు ప్రక్రియను సమర్థంగా నిర్వహించేవారని, ప్రస్తుతం వచ్చిన కొద్దిపాటి ధాన్యాన్ని కూడా పూర్తిస్థాయిలో కొనుగోలు చేయలేని పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో రైతులకు న్యాయం జరిగిందని అన్నారు. ఎరువుల కొనుగోలు కోసం యాప్ విధానాన్ని తీసుకురావడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. రాష్ట్రంలో ఎంతోమంది రైతులకు చదువు రాకపోవడంతో యాప్ ఆధారిత విధానం వారికి ఇబ్బందికరంగా మారుతుందని, వెంటనే ఆ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలనలో ఎరువుల కొరత ఏర్పడిందని ఆరోపించారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు ఏర్పాటు చేసే ప్రయత్నాలను రైతాంగం సహించబోదని హెచ్చరించిన అంజయ్య యాదవ్, ఈ విషయంలో ప్రభుత్వం అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలను అమలు చేయడంపై దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, ఈట గణేష్, నటరాజన్, లక్ష్మణ్ నాయక్, దేవేందర్ యాదవ్, చీపిరి రవి యాదవ్, నక్కల వెంకటేష్, యాదగిరి, గోవిందు అశోక్, గోపాల్, ఎస్పీ శివ, జెట్ట కుమార్, యుగంధర్, రామకృష్ణ, అశోక్, బాబ ఘోరీ, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మహారాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను కలిసిన భూక్యా యశ్వంత్ నాయక్



**నమస్తే భారత్ :-**మరిపెడతెలంగాణ రాష్ట్రం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం భూక్యా తండాకు చెందిన యువ పర్వతారోహకుడు భూక్యా యశ్వంత్ నాయక్ మహారాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను ముంబైలోని రాజ్‌భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తన ఇటీవలి పర్వతారోహణ యాత్రకు సంబంధించిన ఛాయాచిత్రాలు ,అనుభవాలను గవర్నర్‌తో.పంచుకున్నారు. తెలంగాణ రాజ్‌భవన్‌లో తొలిసారిగా పరిచయమైనప్పటి నుంచి గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ తనకు అందించిన.ప్రోత్సాహం,మార్గదర్శకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తన యాత్రను విజయవంతంగా పూర్తి చేసినందుకు గవర్నర్ అభినందనలు తెలియజేయడంతో పాటు,దాని వెనుక ఉన్న కృషిని ప్రశంసించినట్లు యశ్వంత్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా భారతదేశంలోని అత్యంత ఎత్తైన శిఖరాలపై జాతీయ పతాకాన్ని ఎగురవేయాలనే లక్ష్యంతో చేపట్టిన హర్ శిఖర్ పర్ తిరంగా కార్యక్రమం గురించి గవర్నర్‌కు వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా దేశభక్తి సందేశాన్ని యువతలో విస్తరించాలనే తన సంకల్పాన్ని.తెలియజేశారు. గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ తనకు అందించిన.ఆప్యాయత,శుభాకాంక్షలు ఎంతో విలువైనవని భూక్యా యశ్వంత్ అన్నారు. తనకు సమయం కేటాయించి ప్రోత్సహించిన గవర్నర్‌కు యశ్వంత్ నాయక్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# బౌరంపేట్‌లో ప్రజా సమస్యలపై అధికారుల నిర్లక్ష్యం

**-తాగునీటి వృథా, డ్రైనేజీ సమస్యలపై చర్యలు కరవు**
**-అతివేగ వాహనాలతో ప్రమాదాలు.. స్పీడ్ బ్రేకర్లకు ప్రజల డిమాండ్**
**-పెరుగుతున్న చోరీల నేపథ్యంలో పోలీస్ గస్తీ పెంచాలని విజ్ఞప్తి**
**-ప్రజా ఆగ్రహానికి ముందే అధికారులు స్పందించాలని బీజేపీ నేతల హెచ్చరిక**





బౌరంపేట్, జూన్ 20 ( నమస్తే భరత్ ): దుండిగల్ సర్కిల్ పరిధిలోని బౌరంపేట్ ప్రాంతంలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారంలో వివిధ శాఖల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని భారతీయ జనతా పార్టీ బౌరంపేట్ డివిజన్ అధ్యక్షుడు పీసరి కృష్ణారెడ్డి విమర్శించారు. మున్సిపల్, వాటర్ బోర్డు, విద్యుత్, పోలీస్ శాఖల మధ్య సమన్వయం లోపించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైనేజీ లీకేజీలు, మంచినీటి పైపుల పగుళ్ల కారణంగా వేల లీటర్ల తాగునీరు వృథాగా పోతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. పలుమార్లు ఫిర్యాదులు చేసినా తాత్కాలిక మరమ్మతులతో సరిపెడుతూ శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవడం లేదన్నారు. గత కొన్ని నెలలుగా బీజేపీ నాయకులు ఈ సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్నప్పటికీ పరిస్థితిలో పెద్దగా మార్పు కనిపించడం లేదని పేర్కొన్నారు. బౌరంపేట్ మూడు తోవ్వల జంక్షన్‌లోని టీ టైమ్ సమీపంలో విద్యుత్ స్తంభం ఏర్పాటు కోసం విద్యుత్ శాఖ అధికారులు గుంత తవ్వారని తెలిపారు. ఆ ప్రాంతంలో ఉన్న పచ్చని చెట్లను తొలగించకుండా ప్రత్యామ్నాయ మార్గాన్ని పరిశీలించాలని సంబంధిత ఏఈని కోరినట్లు చెప్పారు. అయితే ప్రస్తుతం అదే ప్రాంతంలో వాటర్ లైన్ దెబ్బతిని రోజూ భారీగా తాగునీరు వృథా అవుతోందని, రోడ్డు మీదకు నీరు రాకపోవడంతో అధికారులు గుర్తించకపోవడం విచారకరమన్నారు. నీటి కొరతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న సమయంలో ఇలాంటి వృథాను నివారించాల్సిన బాధ్యత సంబంధిత శాఖలపై ఉందన్నారు. ఇక గ్రామంలో ఇటీవల చోరీలు పెరుగుతున్న నేపథ్యంలో పోలీస్ శాఖ రాత్రి గస్తీని మరింత బలోపేతం చేయాలని కోరారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ అనుమానాస్పద వ్యక్తులపై నిఘా పెంచాలని సూచించారు. బౌరంపేట్‌లో రహదారులు మెరుగుపడిన తర్వాత వాహనాలు అతివేగంగా దూసుకెళ్తుండటంతో ప్రమాదాలు పెరిగాయని కృష్ణారెడ్డి తెలిపారు. గత రెండేళ్లలో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా, పలువురు గాయపడ్డారని పేర్కొన్నారు. పిల్లలు పాఠశాలలకు వెళ్లడం, ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడం కూడా భయాందోళనలకు గురిచేస్తోందన్నారు. ఈ నేపథ్యంలో భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయం సమీపం, ప్రభుత్వ పాఠశాల వద్ద, చెరువు రహదారి, ఇందిరమ్మ కాలనీ జంక్షన్, మల్లన్నగుడి మార్కెట్ ప్రాంతంతో పాటు అవసరమైన ఇతర ప్రదేశాల్లో తక్షణమే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు ఇకనైనా చొరవ చూపి క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సమస్యలను గుర్తించి పరిష్కరించాలని బీజేపీ నాయకులు, కార్యకర్తలు కోరారు. ప్రజా ఆగ్రహానికి గురికాకముందే అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి బౌరంపేట్ ప్రజలకు ఉపశమనం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

## వర్షాకాల సన్నద్ధత సమన్వయ సమావేశం





**నమస్తే భారత్ షాద్ నగర్ జూన్ 20:** శనివారం షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో వర్షాకాల సన్నద్ధతకు సంబంధించి ఒక సమన్వయ సమావేశం నిర్వహించబడింది. షాద్‌నగర్ పీఎస్ ఎస్‌హెచ్‌ఓ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో షాద్‌నగర్ ట్రాఫిక్ పీఎస్ ఎస్‌హెచ్‌ఓ, ఎంపీడీఓ, డిప్యూటీ తహసీల్దార్, మండల పంచాయతీ అధికారి మరియు రెవెన్యూ, సాగునీటి పారుదల, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు పాల్గొన్నారు. వరదలు మరియు నీటి నిలకడకు అవకాశమున్న ప్రాంతాలను గుర్తించడం మరియు సంబంధిత శాఖలకు అవసరమైన నివారణ సూచనలు జారీ చేయడంపై సమావేశంలో చర్చలు జరిగాయి. అనంతరం, పోలీస్ అధికారులు, రెవెన్యూ అధికారులు, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు, సాగునీటి పారుదల శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు మరియు గ్రామ ప్రతినిధులతో కలిసి అయ్యవారిపల్లి వాగు వద్ద సంయుక్త తనిఖీ నిర్వహించారు. తనిఖీ సందర్భంగా వరద ముప్పు పొంచి ఉన్న స్థానాలను గుర్తించి, అవసరమైన చోట్ల బారికేడ్లు ఏర్పాటు చేయడం, రాత్రి వేళల్లో హెచ్చరికల కోసం రిఫ్లెక్టివ్ బోర్డులు అమర్చడం మరియు ప్రత్యామ్నాయ మార్గాలను గుర్తించడంపై సంబంధిత శాఖలకు అత్యధిక ప్రాధాన్యతపై చర్యలు చేపట్టాలని సూచనలు జారీ చేశారు.వర్షాకాలంలో అత్యవసర పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు మరియు శాఖల మధ్య సత్వర సమన్వయం సాధించేందుకు, సంబంధిత అన్ని అధికారులతో కూడిన ప్రత్యేక వాట్సాప్ గ్రూప్‌ను ఏర్పాటు చేయడమైంది. ఇది క్షేత్రస్థాయిలో తక్షణ సమాచార మార్పిడికి మరియు అంతర్-శాఖీయ సహకారానికి దోహదపడనుంది.

# రైతులకు భరోసా కాదు... రైతు వంచన

**- కాంగ్రెస్ హామీలన్నీ బూటకమేనన్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్**
**- పేరు మార్పులతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న ప్రభుత్వం**
**- రైతు రుణమాఫీ, రైతు భరోసా అమలులో కాంగ్రెస్ విఫలం**
**- యూరియా, ధాన్యం కొనుగోళ్లలో రైతాంగం తీవ్ర ఇబ్బందులు**
**- రైతు బీమా అందరికీ అమలు చేయకపోతే పోరాటం తప్పదు: బీఆర్ఎస్**



**కుత్బుల్లాపూర్, జూన్ 20 ( నమస్తే భరత్ ):** రాష్ట్రంలో రైతులకు భరోసా కల్పిస్తామంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, రైతాంగాన్ని వంచించడమే కాకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తోందని బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ విమర్శించారు. చింతల్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన రాష్ట్ర ప్రభుత్వ పాలన తీరుపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆశలను, ఆకాంక్షలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా పథకాల పేర్లు మార్చి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో రైతు సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో రైతులకు సకాలంలో విత్తనాలు, ఎరువులు అందడంతో పాటు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించే చర్యలు చేపట్టారని గుర్తు చేశారు. ప్రస్తుతం రైతులకు అవసరమైన యూరియా సకాలంలో అందడం లేదని, ధాన్యం కొనుగోళ్లలో కూడా ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వెనుకబడిందన్నారు. రైతుబంధు పథకాన్ని రైతు భరోసాగా పేరు మార్చడం తప్ప రైతులకు కొత్తగా ఎలాంటి ప్రయోజనం కల్పించలేదని ఆరోపించారు. రెండు లక్షల రూపాయల వరకు ఏకకాలంలో రుణమాఫీ చేస్తామని చెప్పి, తూతూమంత్రంగా అమలు చేసి చేతులు దులుపుకుందని అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో దాదాపు 600 మంది రైతులు ఉండగా కేవలం 13 మందికే రుణమాఫీ వర్తించిందని తెలిపారు. రైతు రుణమాఫీ అమలుపై అసెంబ్లీలో ప్రశ్నించినప్పుడు ప్రభుత్వం సమాధానం చెప్పలేకపోయిందని విమర్శించారు. ముఖ్యమంత్రి సొంత గ్రామంలోనే పూర్తి స్థాయిలో రుణమాఫీ అమలు కాలేదని ఆరోపించారు. రైతు అకాల మరణం చెందితే వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు కేసీఆర్ ప్రవేశపెట్టిన రైతు బీమా పథకం దేశంలోనే ఆదర్శంగా నిలిచిందన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు బీమా అమలులో నిర్లక్ష్యం ప్రదర్శించిందని, అర్హులైన అనేక మంది రైతు కుటుంబాలు ప్రయోజనాలకు దూరమయ్యాయని ఆరోపించారు. తెలంగాణను దేశంలోనే అధిక ధాన్యం ఉత్పత్తి చేసే రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని పేర్కొన్న ఆయన, ప్రస్తుతం రైతులు పండించిన పంటను కొనుగోలు చేయడంలో కూడా ప్రభుత్వం వైఫల్యం చెందుతోందన్నారు. వ్యవసాయాన్ని పండుగగా మార్చిన పాలనకు భిన్నంగా, నేడు రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు బీమా పథకాన్ని ప్రతి అర్హ రైతు కుటుంబానికి అందేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన కేపీ వివేకానంద్, లేనిపక్షంలో రైతుల తరఫున బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతుందని హెచ్చరించారు.

## దుబ్బాక లక్ష్మా రెడ్డి చిత్ర పటానికి పుష్పాంజలి

**ఘటించి ఘన నివాళి అర్పించారు**
**- సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి, జిల్లా సహాయ కార్యదర్శి, - ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర రెడ్డి, - సిపిఐ మరిపెడ మండల నాయకులు**



నమస్తే భారత్ :-మరిపెడ మహబూబాబాద్ జిల్లా మరిపెడ పట్టనానికి చెందిన ప్రముఖ వ్యాపారి దుబ్బాక లక్ష్మా రెడ్డి నిన్న తెల్లవారిజామున మరణించగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి, జిల్లా సహాయ కార్యదర్శి, ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర రెడ్డి, మరిపెడ మండల కార్యదర్శి మారగని బాలకృష్ణ, అబ్దుల్ రషీద్ కాంగ్రెస్ నాయకులు,పాశం నరేష్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, నర్సింహా రెడ్డి లు.లక్ష్మా రెడ్డి చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళి అర్పించారు వారి కుమారులైన దుబ్బాక సురేష్ రెడ్డి,నరేష్ రెడ్డి లను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు

## ప్రవేట్ పాఠశాలలో అధిక పీసులు వసూలు



**నమస్తే భరత్,,** 20/6/2026/ నారాయణపేట జిల్లామక్తల్ మండలంలోని అన్ని ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజుల వసూలు చేస్తున్నాయని వాటిపై వెంటనే చర్యలు తీసుకొని నియాత్రించాలని మరియు ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని లేని పక్షంలో విద్యార్థుల ఆధ్వర్యంలో ఈ పోరాటాన్ని ఉధృతం చేస్తామని మక్తల్ భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం(దీ=ాం) పార్టీ యువ నాయకుల ఆధ్వర్యంలో మక్తల్ మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్(వీజూా) ఎంఈఓ అజారుద్దీన్ గారిని కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది

# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

**ఖానాపురం జూన్ 20 (నమస్తే భారత్ ) :** ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందించబడుతుందని ఖానాపురం మండలంలోని మనుబోతులగడ్డ ప్రాథమిక పాఠశాల హెచ్ ఎం అశోక్ అన్నారు. బడిబాట కార్యక్రమంలో బాగంగా గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న ఉచిత విద్య ,యూనిఫాం,పౌష్ఠికాహారం ,అనుభవం గల ఉపాధ్యాయులచే బోధన అందించబడుతుందని పలువురు తల్లిదండ్రులకు వివరించారు. ఈసందర్భంగామనుబోతుల గడ్డ కాంగ్రెస్ పార్టీ 1వ వార్డ్ మెంబర్ ఆబోతు రవికుమార్ తన ఇద్దరు పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం జరిగింది. వారితో పాటుగా రాజబోయిన వెంకటేష్ కుమారుడు ,ఎద్దు మహేందర్ కుమారుడు ,ఎస్.కె రజాక్ కుమారుడు ,ఎస్.కె. యాకూబ్ పాషా కుమారుడు, సాదం రాజశేఖర్ కుమార్తెను ప్రభుత్వ బడిలో చేర్పించి అదర్శంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వాగ్య ,వీరన్న ,అశోక్ , మనుబోతుల గడ్డ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్.కె కమాలుద్దీన్ , మాజీ సర్పంచ్ భూక్య నరసింహా, మనుబోతుల గడ్డ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు వేల్పుల యాకన్న , వార్డ్ మెంబర్ మీరా సాహెబ్ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు



మారబోయిన కొమురెల్లి , ప్రైమరీ స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సంపాదకీయం

## భారత వైద్య విప్లవం..!

ఆధునిక భారత వైద్య చరిత్రలో అవయవ మార్పిడి శాస్త్రం ఒక విప్లవాత్మక మలుపు తిరిగిన ఘట్టంగా నిలిచింది. ముఖ్యంగా మూత్రపిండాల వ్యాధులతో బాధపడే లక్షలాది రోగులకు కొత్త జీవనావకాశాలను కల్పించిన కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స రంగంలో భారత దేశానికి అంతర్జాతీయ గుర్తింపును తెచ్చిన మహోన్నత వైద్య శాస్త్రవేత్తల్లో డాక్టర్ రాజ్‌వీర్ సింగ్ యాదవ్ అగ్రగణ్యుడు. ఆయన చేసిన కృషి కేవలం ఒక శస్త్రచికిత్స విజయానికి పరిమితం కాకుండా, భారత వైద్య విజ్ఞానాన్ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన చారిత్రక అధ్యాయంగా నిలుస్తుంది. ఆర్. వి. ఎస్. యాదవ్ 1937 జూలై 27న ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని బదౌన్ జిల్లా నౌలిహరనాథ్పూర్ గ్రామంలో జన్మించారు. సాధారణ గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చినప్పటికీ, విద్య పట్ల అపారమైన ఆసక్తి, మానవ సేవ పట్ల గాఢమైన నిబద్ధత ఆయన జీవిత దిశను నిర్ణయించాయి. లక్నో విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని ప్రతిష్ఠాత్మక కింగ్ జార్జ్ మెడికల్ కాలేజీలో వైద్య విద్యను అభ్యసించిన ఆయన 1961లో ఎంబీబీఎస్ పూర్తి చేసి, 1964లో ఎంఎస్ (సర్జరీ) పట్టాను పొందారు. శస్త్ర చికిత్సలో ప్రావీణ్యం సాధించాలన్న ఆకాంక్షతో అంతర్జాతీయ స్థాయిలో మరింత శిక్షణ పొందిన ఆయన 1974లో ఇంటర్నేషనల్ కాలేజ్ ఆఫ్ సర్జన్స్ నుంచి ఎఫ్ఐసిఎస్ (జనరల్ సర్జరీ), 1977లో అమెరికన్ కాలేజ్ ఆఫ్ సర్జన్స్ నుంచి ఎఫ్ఎసిఎస్ (సాధారణ శస్త్రచికిత్స) వంటి ప్రతిష్ఠాత్మక గౌరవాలను అందుకున్నారు. వైద్య వృత్తిలో ప్రారంభ దశ నుంచే యాదవ్ సంప్రదాయ శస్త్రచికిత్సలకు మాత్రమే పరిమితం కాకుండా, అప్పటివరకు భారతదేశంలో అరుదుగా చర్చకు వచ్చిన అవయవ మార్పిడి శాస్త్రంపై దృష్టి సారించారు. మూత్రపిండాల వైఫల్యం కారణంగా ప్రతీ ఏడాది వేలాది మంది రోగులు ప్రాణాలు కోల్పోతున్న వాస్తవం ఆయనను తీవ్రంగా కలిచివేసింది. డయాలిసిస్ వంటి చికిత్సలు తాత్కాలిక ఉపశమనాన్ని మాత్రమే అందిస్తుండగా, శాశ్వత పరిష్కారంగా కిడ్నీ మార్పిడి అవసరమని ఆయన స్పష్టంగా గ్రహించారు. అయితే అప్పటి భారత వైద్య వ్యవస్థలో సాంకేతిక పరిమితులు, శిక్షణా లోపాలు, నైతిక సందేహాలు ఈ రంగ అభివృద్ధికి ప్రధాన అడ్డంకులుగా నిలిచాయి. ఈ పరిస్థితుల మధ్యనే 1973లో చండీగఢ్‌లోని పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (పీజీఐఎంఈఆర్)లో డాక్టర్ రాజ్ వీర్ సింగ్ యాదవ్ భారతదేశంలో మొట్టమొదటి విజయవంతమైన మూత్రపిండ మార్పిడి శస్త్రచికిత్సను నిర్వహించారు. ఇది భారత వైద్య చరిత్రలో ఒక మైలురాయి. అప్పటివరకు విదేశీ వైద్య సంస్థలకే పరిమితమైన ఈ క్లిష్టమైన శస్త్రచికిత్సను దేశీయ స్థాయిలో సాధించడం ద్వారా ఆయన లక్షలాది భారతీయులకు ఆశాజ్యోతిని వెలిగించారు. ఈ విజయం భారతదేశంలో అవయవ మార్పిడి కార్యక్రమాలకు పునాది వేసింది. కిడ్నీ మార్పిడిలో సాధించిన విజయంతో యాదవ్ అక్కడితో ఆగలేదు. మూత్రపిండాల సంబంధిత జన్యు లోపాలతో గర్భస్థ శిశువులు ఎదుర్కొనే సమస్యలపై ఆయన దృష్టి మరింత కేంద్రీకృతమైంది. గర్భంలోనే కిడ్నీలు సరిగా అభివృద్ధి చెందకపోవడం, జన్మించిన వెంటనే తీవ్రమైన మూత్రపిండ వైఫల్యానికి దారితీసే పరిస్థితులు అనేక కుటుంబాలను విషాదంలో ముంచుతున్నాయి. ఈ సమస్యలకు పుట్టిన తర్వాత చేసే చికిత్సలు పరిమిత ఫలితాలే ఇస్తున్నాయని గ్రహించిన యాదవ్, గర్భస్థ దశలోనే శస్త్రచికిత్స ద్వారా జోక్యం చేసుకునే అవకాశాలను పరిశీలించడం ప్రారంభించారు. ఇదే సందర్భంలో ఆయన చేసిన పరిశోధనలు మూత్ర పిండ మార్పిడీ లేదా ఫీటల్ కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ అనే విప్లవాత్మక భావనకు దారి తీశాయి. గర్భస్థ శిశువుపై శస్త్రచికిత్స చేయడం అనేది అత్యంత సున్నితమైన ప్రక్రియ. ఇది కేవలం శస్త్ర నైపుణ్యమే కాకుండా భ్రూణ విజ్ఞానం, ఇమ్యూనాలజీ, జన్యు వైద్య శాస్త్రం, ప్రసూతి వైద్యం వంటి అనేక విభాగాల సమన్వయాన్ని కోరుతుంది. యాదవ్ ఈ అన్ని రంగాలను సమగ్రంగా అధ్యయనం చేసి, శాస్త్రీయంగా సాధ్యమైన మార్గాలను అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషించారు. మూత్ర పిండ మార్పిడీ శస్త్రచికిత్స లక్ష్యం గర్భంలోనే శిశువు మూత్రపిండాల పనితీరును ప్రారంభించడం లేదా కనీసం ప్రాణాపాయ స్థితిని నివారించడం. పుట్టిన వెంటనే డయాలిసిస్ వంటి కఠిన చికిత్సలకు లోనవ్వాల్సిన పరిస్థితిని తగ్గించడం, శిశువు సాధారణ శారీరక అభివృద్ధికి అవకాశం కల్పించడం ఈ విధానంతో సాధ్యమవుతుందని ఆయన పరిశోధనలు సూచించాయి. ఈ ఆలోచన అప్పటి వైద్య ప్రపంచంలో విస్తృత చర్చకు దారితీసింది. యాదవ్ చేసిన కృషిలో మరో ముఖ్యమైన అంశం వైద్య నైతికత. గర్భస్థ శిశువుపై శస్త్రచికిత్స చేయడం తల్లి ఆరోగ్యం, శిశువు భవిష్యత్తు వంటి అంశాలతో ముడిపడి ఉన్న సున్నితమైన విషయం. అందువల్ల చికిత్స ప్రయోజనాలు, ప్రమాదాలు, విజయావకాశాలను శాస్త్రీయంగా అంచనా వేసిన తర్వాత మాత్రమే ఈ విధానాలను అనుసరించాలని ఆయన స్పష్టంగా పేర్కొన్నారు. ఈ బాధ్యతాయుత దృక్పథమే ఆయనను కేవలం శస్త్రచికిత్స నిపుణుడిగా కాకుండా మానవతా విలువలతో కూడిన వైద్య శాస్త్రవేత్తగా నిలిపింది.

## రాయికల్ ప్రభుత్వ పాఠశాలలో అపరిశుభ్ర శౌచాలయాలు -- విద్యార్థుల ఆరోగ్యంతో చెలగాటమా?

**- నిర్లక్ష్య తీరుపై ఎస్ఎఫ్ఐ షాద్ నగర్ డివిజన్ సెక్రటరీ శ్రీకాంత్ ఆగ్రహం**

**- ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనలో అధికారుల వైఫల్యమని విమర్శ**



**నమస్తే భారత్ షాద్ నగర్ జూన్20:** విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పరిశుభ్రమైన వాతావరణం కల్పించాల్సిన ప్రభుత్వ పాఠశాలల్లోనే అపరిశుభ్రత రాజ్యమేలుతుండటం ఆందోళన కలిగించే అంశమని ఎస్ఎఫ్ఐ షాద్ నగర్ డివిజన్ సెక్రటరీ శ్రీకాంత్ మండిపడ్డారు. ఫరూఖ్‌నగర్ మండలం రాయికల్ ప్రభుత్వ పాఠశాలను ఆయన సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. పాఠశాలలో శౌచాలయాలు అపరిశుభ్రంగా ఉండడం, తాగునీటి సౌకర్యాలు తగిన స్థాయిలో లేకపోవడం, విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితులను పరిశీలించిన శ్రీకాంత్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రతకు సంబంధించిన అంశాలను నిర్లక్ష్యం చేయడం ఎంతమాత్రం సమంజసం కాదని పేర్కొన్నారు. పాఠశాలల పరిసర ప్రాంతాలలో పిచ్చి మొక్కలు పెరిగాయని వాటిని తొలగించడం లేదని అసహనం వ్యక్తం చేశారు. పాఠశాల అడుగడుగునా నిర్లక్ష్యం వెంటాడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలలో నీటి సమస్య అధికంగా ఉందని విద్యార్థులు తమతో చెప్పారని , ఆ సమస్యను అధిగమించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వాలు విద్యా రంగ అభివృద్ధి కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు ప్రకటిస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు మాత్రం అందుకు విరుద్ధంగా ఉన్నాయని విమర్శించారు. విద్యార్థులకు కనీస మౌలిక వసతులు కూడా అందించలేకపోవడం బాధాకరమని అన్నారు. ముఖ్యంగా బాలికల కోసం పరిశుభ్రమైన శౌచాలయాలు లేకపోవడం వారి విద్యాభ్యాసంపై ప్రతికూల ప్రభావం చూపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలు కేవలం విద్య బోధించే కేంద్రాలు మాత్రమే కాకుండా భవిష్యత్ తరాలను తీర్చిదిద్దే ఆలయాలని పేర్కొన్న ఆయన, అలాంటి చోట్ల అపరిశుభ్రత నెలకొనడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. విద్యార్థులు అనారోగ్య సమస్యలకు గురయ్యే పరిస్థితులు ఏర్పడితే అందుకు బాధ్యత



ఎవరు వహిస్తారని ప్రశ్నించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, శౌచాలయాల నిర్వహణ, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని శ్రీకాంత్ డిమాండ్ చేశారు. సంబంధిత విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి రాయికల్ ప్రభుత్వ పాఠశాలలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, విద్యార్థులకు పరిశుభ్రమైన మరియు సురక్షితమైన విద్యా వాతావరణాన్ని కల్పించాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే పాఠశాలల్లోనే అపరిశుభ్రత ఉంటే అది కేవలం నిర్లక్ష్యం కాదు. భావితరాల ఆరోగ్యంతో చెలగాటమే అని ఎస్ఎఫ్ఐ నాయకులు హెచ్చరించారు. విద్యార్థుల సంక్షేమం విషయంలో ప్రభుత్వం, అధికారులు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ వైస్ ప్రెసిడెంట్ అదిల్ ఎస్ఎఫ్ఐ నాయకులు తరుణ్ రామ్ చరణ్, సోహెల్,సన్నీ, చింటూ తదితరులు పాల్గొన్నారు.

## మల్లంపేట్ జంక్షన్‌లో ట్రాఫిక్‌కు చెక్..!

**- ట్రయల్ రన్‌తో ట్రాఫిక్ ప్రవాహంలో గణనీయమైన మార్పు**

**- 600 మీటర్ల మేర మీడియన్ ఏర్పాటు.. జంక్షన్ మూసివేత**

**- ఓ ఆర్ ఆర్ వైపు వెళ్లే వాహనాలకు ప్రత్యామ్నాయ మార్గాల సూచన**

**- ప్రజల సహకారంతో ట్రాఫిక్ నియంత్రణ మరింత సమర్థవంతం**




**కుత్బుల్లాపూర్, జూన్ 20 ( నమస్తే భరత్ ):** బాచుపల్లి ఫ్లైఓవర్ ప్రారంభం అనంతరం బాచుపల్లి నుంచి ఓఆర్ఆర్ ఎగ్జిట్--4వ వైపు వెళ్లే వాహనాల సంఖ్య భారీగా పెరగడంతో మల్లంపేట్ గ్రామ పరిసరాల్లో తీవ్రమైన ట్రాఫిక్ రద్దీ నెలకొంది. ముఖ్యంగా మల్లంపేట్ జంక్షన్ వద్ద ఇరుకైన రహదారి కారణంగా తరచూ ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బాచుపల్లి నుంచి రత్నదీప్ సూపర్ మార్కెట్ వరకు సుమారు 1.5 కిలోమీటర్ల మేర 80 అడుగుల వెడల్పు గల మీడియన్ రహదారి ఉండగా, ఆ తరువాత పోచమ్మ ఆలయం వరకు ఉన్న సుమారు 600 మీటర్ల రహదారి కేవలం 25 నుంచి 30 అడుగుల వెడల్పుతో మీడియన్ లేకుండా ఉండటంతో ట్రాఫిక్ సమస్యలు మరింత తీవ్రమయ్యాయి. మల్లంపేట్ జంక్షన్ వద్ద ఒక వైపు ట్రాఫిక్‌ను నిలిపివేసి, మరో రెండు వైపుల వాహనాలను పంపించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఈ సమస్యకు పరిష్కారంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ట్రాఫిక్ పోలీసులు తాత్కాలిక ట్రయల్ రన్ చేపట్టారు. ఇందులో భాగంగా గత 15 రోజులుగా మల్లంపేట్ జంక్షన్‌ను సిమెంట్ బ్లాకులతో మూసివేసి, రత్నదీప్ సూపర్ మార్కెట్ నుంచి పోచమ్మ ఆలయం వరకు సుమారు 600 మీటర్ల మేర 400 సిమెంట్ బ్లాకులతో మీడియన్ ఏర్పాటు చేశారు. అదేవిధంగా రత్నదీప్ సూపర్ మార్కెట్, పోచమ్మ ఆలయం సమీపాల్లో యూ-టర్న్‌లను అందుబాటులోకి తీసుకొచ్చారు. ట్రయల్ రన్ అమల్లోకి వచ్చిన తర్వాత ట్రాఫిక్ ప్రవాహం గణనీయంగా మెరుగుపడినట్లు అధికారులు తెలిపారు. వాహనాల వేచి ఉండే సమయం తగ్గడంతో పాటు ట్రాఫిక్ జామ్‌లు తగ్గి, ర== వైపు వెళ్లే వాహనాలు వేగంగా తమ గమ్యస్థానాలకు చేరుకుంటున్నాయని పేర్కొన్నారు. ఈ మార్పులకు స్థానిక ప్రజలు, వాహనదారుల నుంచి




సానుకూల స్పందన లభిస్తున్నట్లు వెల్లడించారు. రాత్రి వేళల్లో వాహనదారుల భద్రత దృష్ట్యా సిమెంట్ బ్లాకులపై రేడియం స్టిక్కర్లను కూడా ఏర్పాటు చేశారు. వాహనదారులకు సూచనలుబాచుపల్లి నుంచి బౌరంపేట్, షాంబీపూర్, మేడ్చల్, షామీర్‌పేట్, ఘట్‌కేసర్, వరంగల్, విజయవాడ వైపు వెళ్లే వాహనదారులు మల్లంపేట్ విలేజ్ జంక్షన్ వద్ద ఎడమవైపు తిరిగి బీసీ కాలనీ 50 అడుగుల రహదారి మీదుగా ర== అండర్‌పాస్ (కిలోమీటర్--36) ద్వారా బౌరంపేట్, షాంబీపూర్ మార్గాలను వినియోగించి మల్లంపేట్ 4వ ఎంట్రీ ర్యాంప్ ద్వారా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. అదేవిధంగా బాచుపల్లి నుంచి గచ్చిబౌలి వైపు వెళ్లే వాహనదారులు మల్లంపేట్ విలేజ్ జంక్షన్ మీదుగా ర== సర్వీస్ రోడ్‌ను ఉపయోగించి ఎంట్రీ--4వ ర్యాంప్ ద్వారా ప్రయాణించాలని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణ చర్యలకు ప్రజలు సహకరించి సూచించిన ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించాలని జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ నర్సింగ్ రావు విజ్ఞప్తి చేశారు.

## విద్యారంగ సమస్యల పరిష్కారానికి జూన్ 23న 'ఛలో సచివాలయం'

**- అక్రమ ఫీజుల దోపిడీపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి**

**- కార్పొరేట్ విద్యాసంస్థల వ్యాపార ధోరణికి అడ్డుకట్ట వేయాలని డిమాండ్**

**- తెలంగాణ విద్యాశాఖకు పూర్తి స్థాయి మంత్రిని నియమించాలని యూఎస్ఎఫ్ఐ విజ్ఞప్తి**

**- విద్యార్థులు, యువజనులు, తల్లిదండ్రులు పెద్దఎత్తున పాల్గొనాలి : చంద్రకాంత్**




**కుత్బుల్లాపూర్, జూన్ 20 ( నమస్తే భరత్ ):** రాష్ట్రంలో విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 23న నిర్వహించనున్న 'ఛలో సచివాలయం' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యూఎస్ఎఫ్ఐ మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు ఎం. చంద్రకాంత్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం షాపూర్‌నగర్‌లో విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల్లో అక్రమ ఫీజుల వసూళ్లు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాంల బలవంతపు విక్రయాలు నిరంతరం కొనసాగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యను సేవగా కాకుండా వ్యాపారంగా మార్చి విద్యార్థులు, తల్లిదండ్రులపై తీవ్ర ఆర్థిక భారం మోపుతున్నారని విమర్శించారు. విద్యాసంస్థలు ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేయడమే కాకుండా, అవసరమైన విద్యా సామగ్రిని తమ వద్ద నుంచే కొనుగోలు చేయాలని ఒత్తిడి తెస్తున్నాయని పేర్కొన్నారు. ఈ అక్రమాలను అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. విద్యార్థుల హక్కులను పరిరక్షించేందుకు ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో విద్యారంగ సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో విద్యాశాఖకు పూర్తి స్థాయి మంత్రిని వెంటనే నియమించాలని ఆయన కోరారు. విద్యారంగానికి ప్రాధాన్యత ఇచ్చి ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. యూఎస్ఎఫ్ఐ ప్రధాన డిమాండ్లలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో అక్రమ ఫీజుల




వసూళ్లను నిలిపివేయడం, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాంల బలవంతపు విక్రయాలపై చర్యలు తీసుకోవడం, విద్యా హక్కు చట్టం (ఆర్‌టీఈ)ను సమర్థంగా అమలు చేయడం, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక పర్యవేక్షణ కమిటీలను ఏర్పాటు చేయడం, ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేసి నాణ్యమైన విద్యను అందరికీ అందుబాటులోకి తీసుకురావడం వంటి అంశాలు ఉన్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో జూన్ 23న నిర్వహించనున్న 'ఛలో సచివాలయం' కార్యక్రమంలో విద్యార్థులు, యువజనులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని చంద్రకాంత్ కోరారు. ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ నాయకులు రవి, సాయి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## షామీర్‌పేట్ ప్రభుత్వ ఐటీఐలో ప్రవేశాలకు శ్రీకారం

**- 2026-27 విద్యా సంవత్సరానికి దరఖాస్తుల ఆహ్వానం - ఆగస్టు 1 నుంచి తరగతుల ప్రారంభం**

**- ఎలక్ట్రిషియన్, ఫిట్టర్‌తో పాటు ఆధునిక సాంకేతిక కోర్సులు అందుబాటులో**

**- పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు అవకాశం - ఉపాధి, అప్రెంటిస్‌షిప్ అవకాశాలకు బాటలు వేసే శిక్షణ**

**పేట్ బషీరాబాద్, జూన్ 20 ( నమస్తే భరత్ ):** మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలోని షామీర్‌పేట్ ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ (ఐటీఐ)లో 2026--27 విద్యా సంవత్సరానికి ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమైంది. రాష్ట్ర ప్రభుత్వం నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో సంప్రదాయ ట్రేడ్లతో పాటు ఆధునిక పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా రూపొందించిన పలు సాంకేతిక కోర్సుల్లో విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటీఐ ప్రిన్సిపాల్ వెల్లడించారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ ప్రవేశాలకు అర్హులు. ప్రవేశాలు పూర్తిగా మెరిట్ ఆధారంగా నిర్వహించబడతాయని, ఎంపికైన విద్యార్థులకు ఆగస్టు 1నుంచి తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు. విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఐటీఐలో ఎలక్ట్రిషియన్, ఫిట్టర్ వంటి సంప్రదాయ ట్రేడ్లతో పాటు అడ్వాన??్డ్ సిఎన్‌సి మెషినింగ్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ (ఎంఈవీ), ఇంజినీరింగ్ డిజైన్ టెక్నీషియన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మాన్యుఫ్యాక్చరింగ్, మాన్యుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్, బేసిక్ డిజైన్ అండ్ వర్చువల్ వెరిఫికేషన్ వంటి ఆధునిక కోర్సులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా రూపొందించిన ఈ కోర్సులు విద్యార్థులకు ఉపాధి అవకాశాలను పెంపొందించడంలో కీలకంగా నిలుస్తాయని తెలిపారు. శిక్షణ పూర్తి చేసిన వారికి అప్రెంటిస్‌షిప్ అవకాశాలతో పాటు స్వయం ఉపాధి, ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు లభించే అవకాశం ఉందన్నారు. ప్రవేశాల కోసం విద్యార్థులు ఎస్ఎస్‌సీ మెమో, కుల ధ్రువీకరణ పత్రం, బోనాఫైడ్, ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, మొబైల్ నంబర్, ఈ-మెయిల్ ఐడీ, ఫొటోలు తదితర పత్రాలను సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. పూర్తి వివరాలకు తెలంగాణ ఐటీఐ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలని లేదా షామీర్‌పేట్ ప్రభుత్వ ఐటీఐను సంప్రదించాలని సూచించారు. ప్రిన్సిపాల్ హరి కృష్ణ మాట్లాడుతూ, విద్యార్థులు అందుబాటులో ఉన్న సీట్లను సద్వినియోగం చేసుకుని నైపుణ్య శిక్షణ ద్వారా తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. ఆధునిక పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను అందించడమే ప్రభుత్వ ఐటీఐల ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.






# పోలీసులకు ఆర్థిక భద్రతపై అవగాహన

**- జీడిమెట్లలో ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ సదస్సు - పొదుపు, పెట్టుబడులపై నిపుణుల సూచనలు**

**- సిబ్బంది సందేహాలకు సమగ్ర సమాధానాలు - ఆర్థిక క్రమశిక్షణతోనే భవిష్యత్ భద్రత : ఏసీపీ బాల గంగిరెడ్డి**






**జీడిమెట్ల, జూన్ 20 ( నమస్తే భరత్ ):**పోలీస్ సిబ్బంది ఆర్థికంగా మరింత బలోపేతం కావడంతో పాటు భవిష్యత్ అవసరాలకు సన్నద్ధంగా ఉండేలా ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్‌పై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని నాలుగు పోలీస్ స్టేషన్ల సిబ్బంది, హోంగార్డుల కోసం శనివారం జీడిమెట్ల ఇండస్ట్రియల్ అసోసియేషన్ భవనంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ ఫైనాన్షియల్ అడ్వైజర్ కౌశిక్ మరిడి ముఖ్య వక్తగా పాల్గొని ఆర్థిక ప్రణాళిక, పొదుపు, పెట్టుబడుల ప్రాముఖ్యతపై విస్తృతంగా వివరించారు. నెలవారీ వేతనంలో కొంత భాగాన్ని క్రమం తప్పకుండా పొదుపు చేయడం, ఆ మొత్తాన్ని సురక్షితమైన, లాభదాయకమైన పెట్టుబడుల్లో మళ్లించడం ద్వారా దీర్ఘకాలిక ఆర్థిక స్థిరత్వాన్ని సాధించవచ్చని తెలిపారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివిధ ఆర్థిక నిర్వహణ పద్ధతులను వివరించి, సిబ్బంది అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కుత్బుల్లాపూర్ ఏసీపీ బాల గంగిరెడ్డి మాట్లాడుతూ, పోలీస్ సిబ్బంది తమ విధి నిర్వహణతో పాటు వ్యక్తిగత ఆర్థిక వ్యవహారాలపై కూడా అవగాహన పెంపొందించుకోవడం అవసరమని పేర్కొన్నారు. ఆర్థిక క్రమశిక్షణ, సరైన ప్రణాళిక ద్వారా కుటుంబ భవిష్యత్తును మరింత భద్రంగా తీర్చిదిద్దుకోవచ్చని అన్నారు. సదస్సులో కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని నాలుగు పోలీస్ స్టేషన్ల ఇన్‌స్పెక్టర్లు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, హోంగార్డులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ అవగాహన కార్యక్రమం పోలీస్ సిబ్బందిలో ఆర్థిక చైతన్యాన్ని పెంపొందించి, భవిష్యత్ ఆర్థిక ప్రణాళికకు దోహదపడుతుందని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు.

# నిరుపేద కుటుంబాలకు బియ్యం,నగదు అందజేత

**- కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కన్న బ్రదర్స్ జక్కా మహబూబ్ రెడ్డి, జక్కా ఇంద్రసేనారెడ్డిలు**



**నమస్తే భారత్ :**–తొర్రూరుపాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిల సహకారంతో మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కన్న బ్రదర్స్ జక్కా మహబూబ్ రెడ్డి, జక్కా ఇంద్రసేనారెడ్డిలు మండలంలోని అమ్మాపురం గ్రామానికి చెందిన పలు నిరుపేద కుటుంబాలకు బియ్యం,నగదును అందజేశారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డిల ఆదేశాల మేరకు మండలంలోని అమ్మాపురం గ్రామానికి చెందిన మామిళ్ళపల్లి దేవేంద్ర చారి (మాటేడు గుడి పూజారి),సిరిపాటి కౌరయ్య, కిన్నెర కోటయ్య,గంధం ఎల్లయ్యలు ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందడంతో వారి కుటుంబాలను జక్కన్న బ్రదర్స్ సందర్శించి మృతుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఒక్కొక్క కుటుంబానికి రూ. 3 వేల చొప్పున రూ. 12 వేలు, 25 కేజీల చొప్పున ఒక క్వింట బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డిల సహకారంతో మండలంలోని పలు గ్రామాలలో నిరుపేద బాధిత కుటుంబాలను అన్ని విధంగా ఆదుకుంటున్నామని తెలిపారు. నిరుపేద బాధిత కుటుంబాలను ప్రతి ఒక్కరూ ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వం నుండి అందే సంక్షేమ పథకాలు వారికి సకాలంలో అందే విధంగా పూర్వ తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ కాందాడి అచ్చిరెడ్డి,నాయకులు ముద్దం మహబూబ్ రెడ్డి, ముద్దం విక్రం రెడ్డి,శాట్ మండల అధ్యక్షులు తీగల కృష్ణారెడ్డి,వార్డు సభ్యులు దొనక రామ్మూర్తి, గూడెల్లి సోమ నరసయ్య,బచ్చలి కుమార్,మడిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెన్నం సోమిరెడ్డి, మాజీ సర్పంచ్ రావుల వెంకటరెడ్డి,మహంకాళి సంపత్, యర్రం రాజు యాదవ్, గూడెల్లి వెంకటేష్, మెరుగు సమ్మయ్య, మద్దెల సురేష్, సిరిపాటి శివాజీ, కళ్యాణి హరి ప్రసాద్,బాలమ్మ, కోటగిరి పెద్ద కృష్ణమూర్తి, యాసారపు రామస్వామి, గూడెల్లి ఉప్పలయ్య, ఏనుగంటి సత్యనారాయణ, మెరుగు ఉపేందర్, మద్దెల రాజు, మహంకాళి సురేష్, కొండేటి చరణ్, మహంకాళి మోహన్ రావు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మరిపెడ వ్యాపారవేత్త దుబ్బాక లక్ష్మారెడ్డికి నివాళిఅర్పించి

**- కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే రాంచంద్రు నాయక్**



**నమస్తే భారత్ :**–మరిపెడ మహబూబాబాద్ జిల్లా మరిపెడ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త దుబ్బాక లక్ష్మారెడ్డి గుండెపోటుతో ఆకాల మరణం చెందడం పట్టణంలో తీవ్ర విషాదాన్ని నింపింది. ఆకస్మికంగా గుండెపోటుకు గురైన లక్ష్మారెడ్డి చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రాంచంద్రు నాయక్ శనివారం మరిపెడలోని లక్ష్మారెడ్డి స్వగృహానికి చేరుకున్నారు. ముందుగా లక్ష్మారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాంచంద్రు నాయక్ మాట్లాడుతూ, దుబ్బాక లక్ష్మారెడ్డి మరణం మరిపెడ పట్టణానికి తీరని లోటని అన్నారు. వ్యాపార రంగంలో తనదైన ముద్ర వేసుకుని, అందరితో కలివిడిగా ఉండే లక్ష్మారెడ్డి ఆకాల మరణం బాధాకరమన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని. ఏ అవసరం వచ్చినా ఆదుకుంటానని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వీసారపు శ్రీపాల్ రెడ్డి, మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు మెరుగు రాము, జాటోతు సురేష్ పానుగోతు రాములు, తిరుపతి ఉన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ షేక్ తాజోద్దీన్, మాజీ సర్పంచ్ పానుగోతు రాంలాల్, నాయకులు కుడితి నర్సింహారెడ్డి, గుండగాని వేణు, షేక్ ఆస్టల్, బోడ రవి, ప్రమోద్, సర్వర్ పాషా, లచ్చిరామ్ తదితరులు పాల్గొన్నారు

# 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన

**- ప్రభుత్వ విప్ మరియు డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్**



**నమస్తే భారత్ :**–మరిపెడ మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన ఆయన, పనులు నాణ్యతతో పాటు వేగంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి అనేక కీలక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో మరిపెడలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణాన్ని ప్రారంభించామని తెలిపారు. గత పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రాంత అభివృద్ధిపై తగిన శ్రద్ధ చూపలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే తెలంగాణ సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని, గ్రామీణ ప్రాంతాలకు కూడా ఆధునిక వైద్య సేవలను అందుబాటులోకి తీసుకువస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా సవరణపై బీఎల్ఏలకు శిక్షణ

**- దుండిగల్ సర్కిల్, గండిమైసమ్మ మండలంలో అవగాహన సదస్సు**

**- జూన్ 25 నుంచి ఇంటింటి గణన ప్రారంభం - జులై 31న ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల - అక్టోబర్ 1న తుది ఓటర్ల జాబితా ప్రచురణ**



**దుండిగల్, జూన్ 20 ( నమస్తే భరత్ ):** దుండిగల్ సర్కిల్, గండిమైసమ్మ మండల పరిధిలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై అన్ని రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లకు (బీఎల్ఏలు) ప్రత్యేక అవగాహన, శిక్షణా కార్యక్రమాన్ని శనివారం మేకల వెంకటేశం ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గండిమైసమ్మ మండల తహసీల్దార్ రాజేశ్వర్‌రెడ్డి హాజరై బీఎల్ఏలకు ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రాముఖ్యతను వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయడం, అనర్హుల పేర్లను తొలగించడం, ఓటర్ల జాబితా పారదర్శకతను కాపాడడం లక్ష్యంగా భారత ఎన్నికల సంఘం ఈ ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు, బీఎల్ఏలు ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొని ఓటర్ల జాబితా నాణ్యతను మెరుగుపరచడంలో సహకరించాలని కోరారు. ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా జూన్ 25 నుంచి జులై 24 వరకు ఇంటింటి గణన నిర్వహించనున్నట్లు తెలిపారు. జులై 31న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురిస్తారని, అదే రోజు నుంచి ఆగస్టు 30 వరకు క్లెయిములు, అభ్యంతరాలు స్వీకరిస్తారని చెప్పారు. అనంతరం అక్టోబర్ 1న తుది ఓటర్ల జాబితాను విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. ఈ అవగాహన సదస్సులో వివిధ రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లు పాల్గొన్నారు.

# రాజీవ్ రహదారి విస్తరణకు వేగం

**- తూంకుంటలో నిర్మాణాల కూల్చివేత ప్రారంభం - సికింద్రాబాద్--శామీర్‌పేట్ మార్గం అభివృద్ధి పనులు శరవేగంగా - భూ నిర్వాసితులకు ఇప్పటికే నష్టపరిహారం చెల్లింపు**

**-మూడు నెలల గడువు అనంతరం స్థలాన్ని హెచ్ఎండీఏకు అప్పగింత**

**-పంచనామా పూర్తి చేసి ఆక్రమణల తొలగింపుకు శ్రీకారం**





**కుత్బుల్లాపూర్, జూన్ 20 ( నమస్తే భరత్ ):** సికింద్రాబాద్ నుంచి శామీర్‌పేట్ వరకు చేపడుతున్న రాజీవ్ రహదారి విస్తరణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఈ ప్రాజెక్టులో భాగంగా తూంకుంట ప్రాంతంలో భూసేకరణ ప్రక్రియను అధికారులు పూర్తి చేశారు. ఇప్పటికే భూ నిర్వాసితులకు ప్రభుత్వం నష్టపరిహారం అందజేయగా, వారి విజ్ఞప్తి మేరకు నిర్మాణాలను స్వచ్ఛందంగా తొలగించుకునేందుకు మూడు నెలల గడువు కల్పించారు. గడువు ముగియడంతో ఎస్‌డీసీఎల్ అధికారులు సేకరించిన భూమికి పంచనామా నిర్వహించి, జూన్ 6న హెచ్ఎండీఏ అధికారులకు అధికారికంగా అప్పగించారు. ఈ నేపథ్యంలో శనివారం ఎస్‌డీసీఎల్ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ మాలతి ఆధ్వర్యంలో హెచ్ఎండీఏ అధికారులు తూంకుంటలో ఉన్న నిర్మాణాల కూల్చివేత పనులను ప్రారంభించారు. రహదారి విస్తరణ పనులు నిర్దేశిత గడువులో పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు వేగవంతం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సర్వే ల్యాండ్ సర్వేయర్ వినయ్‌కుమార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాఘవ, హెచ్ఎండీఏ అసిస్టెంట్ ఇంజనీర్ సంపత్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# పాలకుల అసమర్థ విధానాల వలనే ధరల పెరుగుదల

**- కార్పొరేట్ శక్తులకు దాసోహమై సామాన్యులపై భారం**

**- బి విజయ సారధి సిపిఐ జిల్లా కార్యదర్శి**



**నమస్తే భారత్ :**–మరిపెడ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకు దాసోహమై సామాన్యులపై పెను భారాన్ని మోపుతున్నారనిహౌహౌజిల్లా కార్యదర్శి విజయసారధి ఆగ్రహం వ్యక్తం చేశారు.సిపిఐ మరిపెడ మండల కౌన్సిల్ సమావేశం మండల కేంద్రంలో జరగగా ముఖ్యఅతిథిగా హాజరైన విజయసారధి మాట్లాడుతూ దళారీగా మారిన ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకు వేలకోట్లు దోచిపెడుతూ,అన్ని రకాల వస్తువుల ధరలు, పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను విపరీతంగా పెంచి సామాన్యుడిపై మోయలేని భారం వేస్తూ మాటల డితో పాలన సాగించడం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వలకు అలవాటుగా మారిందని విమర్శించారు రేవంత్ ప్రభుత్వం ఎన్నికలలో చెప్పిన ఆసరా పెన్షన్ లను, అర్హులైన వారందరికి ఇందిరమ్మ ఇల్లు, యువతకు ఉపాధి అవకాశాలను కల్పించాలిని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వం కట్టిన డబుల్‌హౌహౌబెడ్ రూమ్ ఇళు ్ళ వందలాది పడావు పడ్డాయాని వాటిని వెంటనే అర్హులైన పేదలకు పంచాలని కోరారు ఈ సమావేశం లో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి, ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి, మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ, సిపిఐ జిల్లా సమితి సభ్యులు అబ్దుల్ రషీద్, మల్లేపాక యాకన్న, నారాయణ,పి వెంకన్న, వీరన్న, యం వెంకన్న, పి రమేష్, హన్మంతు తదితరులు పాల్గొన్నారు

# సాయి అనురాగ్ కాలనీలో కాంగ్రెస్ ఎస్సీ కార్యాలయం ప్రారంభం

**- ప్రజా సమస్యల పరిష్కారానికి కార్యాలయాలు వారధిగా మారాలి: కొలన్ హన్మంత్ రెడ్డి**



**బాచుపల్లి, జూన్ 20 ( నమస్తే భరత్ ):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి పరిధిలోని సాయి అనురాగ్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ (రాజ) కార్యాలయాన్ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పార్టీ కార్యాలయాలు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా పనిచేయాలని అన్నారు. ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులతో సమన్వయం చేస్తూ కార్యాలయాలు ప్రజలకు వారధిగా నిలవాలని ఆకాంక్షించారు. పార్టీ బలోపేతంతో పాటు సామాజిక న్యాయం, సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని సూచించారు. గ్రామాలు, కాలనీల స్థాయిలో ప్రజా సమస్యలను సేకరించి వాటి పరిష్కారానికి చొరవ చూపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ వీరేందర్ రెడ్డి, కొలన్ రాజశేఖర్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, జనార్ధన్ రావు, శంకర్రావు, కిరణ్, భాష, విక్రం తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

## - మెంచు అశోక్ కుమార్ జేపీసీ కన్వీనర్



**నమస్తే భారత్ :**-మరిపెడఈనెల 21 వ తేదీన మహబూబాబాద్ పట్టణంలోని ఆర్తి గార్డెన్స్ లో డివిజన్ స్థాయిలో జరుగనున్న తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం.చేయాలి మరిపెడ జేపీసీ కన్వీనర్ మెంచు అశోక్ కుమార్.పిలుపునిచ్చారు. శనివారం మరిపెడ.మండల.కేంద్రంలోని.ఉద్యమకారుల మండల బాధ్యులు బోడ రవి నాయక్,అప్సర్, బోడ రమేష్ నాయక్.వెంకట్ రెడ్డి, రాజేందర్, బోడ సురేష్, సలీమ్, జరిగిన సమావేశంలో. హాజరయ్యి.తెలంగాణ అమరవీరుల బలిదానాలు.స్మరిస్తూనివాళు లు.అర్పించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో జరుగనున్న.ఆత్మీయ సమావేశంలో ఉద్యమకారుల అభిప్రాయాలు తెలుసు కోవ.దానికి తెలంగాణ జేపీసీ చైర్మన్ కోదండరాం, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్.వస్తున్నారని, మరిపెడ మండలంలోని నిఖార్సైన తెలంగాణ ఉద్యమ.కారులు అందరూ హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు..

# మరిపెడ బీసీ కళాశాల బాలుర వసతి గృహంలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

## - వసతి గృహ సంక్షేమ అధికారి ఎస్. కల్పన



**నమస్తే భారత్ :**-మరిపెడమహబూబాబాద్ జిల్లా మరిపెడలోని బీసీ కళాశాల బాలుర వసతి గృహంలో ప్రవేశాల కోసం అర్హులైన విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వసతి గృహ సంక్షేమ అధికారి ఎస్. కల్పన తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఆమె మాట్లాడుతూ మరిపెడలో విద్యనభ్యసిస్తున్న బీసీ, ఎస్సీ, ఎస్టీ మరియు ఓసీ విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చని పేర్కొన్నారు.ఇంటర్మీడియట్, డిగ్రీ, ఐటీఐ మరియు ఒకేషనల్ కోర్సులు చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని తెలిపారు. ప్రస్తుతం వసతి గృహంలో 80 సీట్లు ఖాళీగా ఉన్నాయని, ఆసక్తి గల విద్యార్థులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని.సూచించారు.మరిన్ని వివరాల కోసం వసతి గృహ సంక్షేమ అధికారి ఎస్. కల్పనను 99483 22446, 63052 08131 నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు. అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# సమన్వయంతో పనిచేయాలి

## - వివిధ శాఖల అధికారులతో డిప్యూటీ కమిషనర్ సమీక్ష



**గండిపేట:** వర్షాకాలంలో తలెత్తే సమస్యలను ముందస్తుగా నివారించేం దుకునార్సింగి సర్కిల్-45కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ అధ్యక్షతన సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ట్రాఫిక్,లా అండ్ ఆర్డర్ పోలీసులు,హైదరాబాద్ జలమండలి, హైడ్రా, విద్యుత్ శాఖల అధికారులు పాల్గొన్నారు.సర్కిల్ పరిధిలో వరద నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి,ముంపు సమస్యలు తలెత్తకుండా చేపట్టాల్సినచర్య లపై చర్చించి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. అత్యవసర పరిస్థితుల్లో శాఖల మధ్య సమన్వయం మరింత మెరుగుపడే ందుకు అన్ని శాఖల అధికారులతో ప్రత్యేక వాట్సాప్ గ్రూప్‌ను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.వర్షాకాలంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి వరదలతో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు.సమావేశంలో ట్రాఫిక్ సీఐ ఆంజనేయులు,లా అండ్ ఆర్డర్ ఇన్స్పెక్టర్ హరికృష్ణారెడ్డి,టీజీఎస్పీడీ సీఎల్ ఏఈ మణికంఠ, జలమండలి మేనేజర్ ఎండీ మజీద్,హైడ్రా ప్రతినిధులు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ రోప్ తో రోడ్లపై ఆక్రమణల తొలగింపు

## - ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి



**కోదాడ :**కోదాడ పట్టణంలో ట్రాఫిక్ సమస్యలను నివారించడానికి మరియు పాదచారులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు జిల్లా ఎస్పి నరసింహ ఆదేశాల మేరకు కోదాడ ట్రాఫిక్ పోలీస్ ల ఆధ్వర్యంలో ఆపరేషన్ రోప్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కోదాడ మున్సిపల్ సిబ్బంది సహకారంతో ఖమ్మం చౌరస్తా నుండి ఖమ్మం రోడ్డు వరకు ఉన్న ప్రధాన మార్గంలో రహదారికి ఇరువైపులా ఉన్న ఆక్రమణలను తొలగించాము.ఫుట్‌పాత్‌లపై అక్రమంగా ఏర్పాటు చేసిన తోపుడు బండ్లు, దుకాణాల విస్తరణలను తొలగించడం జరిగింది. దుకాణదారుల కు నోటీసులు ఇవ్వడం జరిగినది.ముందు జాగ్రత్త చర్యగా దుకాణదారు లందరికీ స్పష్టమైన అవగాహన కల్పిస్తూ, వారి దుకాణాల ముందు రెడ్ లైన్ గీతలను గీయడం జరిగింది. ఎవరూ కూడా ఈ గీత దాటి రోడ్డుపైకి వస్తువులను గానీ, బోర్డులను గానీ పెట్టకూడదని సంబంధిత దుకాణదారులకు నోటీసులు జారీ చేసినారు.ప్రజలు,వ్యాపారస్తులు ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ, పాదచారుల భద్రతకు సహకరించాలని కోరారు.రోడ్లపైఅక్రమంగా ఆక్రమణలకుపాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవు అని ఎస్ఐ అంజి రెడ్డి తెలిపినారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# మెట్ పల్లి ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**జగిత్యాల:** మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, మందుల లభ్యత, పరిశుభ్రత, సిబ్బంది హాజరు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి వార్డులు, ఔషధ నిల్వ గదులను తనిఖీ చేశారు. రోగులకు అవసరమైన మందులు తగినంతగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారు లను ఆదేశించారు. రోగులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకొని ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజలకు మరింత నమ్మకం కలిగేలా వైద్యులు, సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచిం చారు. అనంతరం నిర్మాణంలో ఉన్న నూతన ఆసుపత్రి భవనాన్ని సందర్శించి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురా వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో మెట్ పల్లి ఆర్డీవో నరసింహా రావు, జిల్లా ఆసుపత్రి కో-ఆర్డినేటర్ రామకృష్ణ, ఆసుపత్రి సూపరింటెండెంట్ సాజిద్, వైద్యులు, సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి - జిల్లా కలెక్టర్

**జగిత్యాల:** జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండల తహశీల్దార్ కార్యాల యాన్ని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆకస్మిక తనిఖీ చేశారు. భూ భారతికి సంబంధించిన పెండింగ్ అంశాలు, ఓటరు జాబితా సవరణ, సాధాబైనామా అంశాలపై అధికారులతో చర్చించారు. నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్యలపై ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పూర్తి చేయాలని, మీసేవ సర్టిఫికెట్లను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేసి ప్రజలకు అందించాలని అధికారులకు ఆదేశించారు.

ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా ఇండ్ల గణన విధులను అధికారులు, సిబ్బంది సమన్వయంతో సక్రమంగా నిర్వహించాలని, ఎన్యుమరేటర్లు, పర్యవేక్షకులను నియమించి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా మొదటి విడత ఇండ్ల గణన ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. అధికారులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ క్షేత్రస్థాయి సమస్యలను గుర్తించి నివేదికలు సమయానికి సమర్పించాలని సూచించారు.

# మిర్యాలగూడలో ఆపరేషన్ చబుత్ర



**మిర్యాలగూడ:** జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల అరికట్టడంపై ప్రత్యేక దృష్టి సారించిన జిల్లా పోలీస్ శాఖ, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు మిర్యాలగూడ పట్టణంలో సోమవారం అర్ధరాత్రి "ఆపరేషన్ చబుత్ర" పేరుతో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా స్టేట్ హైవే రాం-02 వెంట ఉన్న ధాబాలు, లాడ్జీలు, హోటల్స్, టీ స్టాళ్లు, రద్దీ కూడళ్లు,పట్టణంలోని అనుమానాస్పద ప్రాంతాలు, రాత్రివేళల్లో యువకులు గుమిగూడే ప్రదేశాలు మరియు చట్టవిరుద్ధ కార్యకలాపాలకు అవకాశం ఉన్న ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు పోలీసులు ప్రతి వ్యక్తి వివరాలను పరిశీలిస్తూ, వాహనాల తనిఖీలు నిర్వహిస్తూ, అనుమానాస్పద కదలికలపై నిఘా పెట్టారు. ఈ సందర్భంగా అనుమానాస్పదంగా సంచరిస్తు సరైన ఆధారాలు లేని 10 ద్విచక్ర వాహనాలు పట్టుబడి చేసి 78 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు వారి వివరాలు నమోదు చేసి కౌన్సెలింగ్ నిర్వహించి,కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి, భవిష్యత్తులో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దని గట్టిగా హెచ్చరించారు అలాగే ఆరుగురు దాబా నిర్వహుల పైన కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ .జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలు, రౌడీయిజం, గంజాయి, మద్యం అక్రమ రవాణా, పేకాట, ఈవ్ టీజింగ్, రాత్రివేళల్లో అనుమానాస్పద సంచారం వంటి చట్టవ్యతిరేక చర్యలను ఏమాత్రం ఉపేక్షించము అని తెలిపారు. ప్రజల ప్రశాంత జీవనానికి భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. రాత్రి వేళల్లో ధాబాలు, లాడ్జీలు, హోటల్స్‌ను అడ్డాగా చేసుకుని నేరాలకు పాల్పడే వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటాం." అని స్పష్టం చేశారు అదేవిధంగా తల్లిదండ్రులు తమ పిల్లల కదలికలపై నిఘా ఉంచాలని, అర్ధరాత్రి వరకు బయట తిరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. యువత చెడు అలవాట్లు, అనుమానాస్పద స్నేహాలు, మాదకద్రవ్యాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు ప్రజలు కూడా తమ పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు, చట్టవిరుద్ధ కార్యకలాపాలు గమనించిన వెంటనే డయల్ 100 గాని సమీప పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించాలని కోరారు జిల్లా వ్యాప్తంగా ఇలాంటి ఆకస్మిక తనిఖీలు, కూంబింగ్ ఆపరేషన్లు నిరంతరం కొనసాగుతాయని జిల్లా ఎస్పి తెలిపారు ఈ ప్రత్యేక తనిఖీల్లో ఇన్స్పెక్టర్లు నాగభూషణం రావు జెట్టి సోమ నరసయ్య,రాచీణ ప్రసాద్, సబ్ ఇన్స్పెక్టర్లు సైదిరెడ్డి బిక్షమయ్య రమేష్ లక్ష్మయ్య, 20 మంది లా అండ్ ఆర్డర్ సిబ్బంది, 10 మంది స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

# పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు, సౌకర్యాలపై కలెక్టర్ సమీక్ష

## -అడ్మిషన్లు పెంచాలని,మరమ్మత్తు పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశం





**యాదాద్రి :** భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత,ప్రభుత్వ ఉన్నత పాఠశాల బాగాయత్‌తో పాటు హుస్నేనాబాద్ కస్తూర్బా గాంధీ బాలికవిద్యాలయాన్ని (కేజీబీవీ) జిల్లా కలెక్టర్అనురాగ్ జయంతి పరిశీ లించారు.ప్రభుత్వ పాఠశాలల్లో కొత్తఅడ్మిషన్లు,విద్యార్థుల అభ్యాస స్థా యిని అంచనా వేసేందుకు నిర్వహిస్తున్న బేస్‌లైన్ సర్వే వివరాలను తెలుసుకున్నారు.విద్యార్థులతో ముచ్చటించి వారి చదవడం,రాయడం సామర్థ్యాలను పరిశీలించారు.గత ఏడాదితో పోలిస్తే ఈసారి మరింత మంది విద్యార్థులు చేరేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.కేజీబీవీలో అడ్మిషన్లు,,విద్యార్థినుల హాజరు,మరమ్మతు పనుల పురోగతిని సమీక్షించారు.రిపేర్ పనులను వేగవంతంగా పూర్తి చేసి విద్యార్థినులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు.అలాగే రెండు పాఠశాలల్లో మధ్యాహ్నభోజన పథకం అమలు,ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలిం చారు .విద్యార్థులకు నాణ్యమైన, పోషకాహారం అందించడంతో పాటు పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.అసంపూర్తిగా ఉన్న తరగతి గదుల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి బిక్షపతి, సంబంధిత అధికారులు,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా హెచ్ఎస్ బీసీ రగ్బీ ప్రీమియర్ లీగ్-2

## -హాజరైన రాష్ట్ర క్రీడలు, యువజన వ్యవహారాల మంత్రి వాకిటి శ్రీహరి



**హైదరాబాద్:** ఈనెల 28 వరకు జరగనున్న హెచ్ఎస్ బీసీ రగ్బీ ప్రీమియర్ లీగ్(ఆర్పీఎల్) పవర్డ్ బై ఏవిడ్ సీజన్-2 గచ్చిబౌలి స్టేడియంలో ఘనంగా ప్రారంభమైందని నిర్వాహకులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రగ్బీ ఇండియా భాగస్వామ్యంతో జీఎంఆర్ స్పోర్ట్స్ నిర్వహిస్తున్న ఈ లీగ్‌లో ఆరు పురుషుల ఫ్రాంచైజీలతో పాటు తొలిసారిగా నాలుగు మహిళల ఫ్రాంచైజీలు పాల్గొంటున్నట్లు చెప్పారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలంగాణ క్రీడలు, యువజన వ్యవహారాల మంత్రి వాకిటి శ్రీహరి, జీఎంఆర్ గ్రూప్ కార్పొరేట్ చైర్మన్ కిరణ్ కుమార్ గ్రాంధి, రగ్బీ ఇండియా అధ్యక్షుడు రాహుల్ బోస్, నటి-గాయని శృతి హాసన్ పాల్గొని మహిళల ట్రోఫీని ఆవిష్కరించినట్లు చెప్పారు. మంత్రి వాకిటి శ్రీహరి తెలంగాణ క్రీడలకు ప్రధాన కేంద్రంగా ఎదుగుతోందని పేర్కొనగా, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ రాష్ట్రంలో క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధిని వివరించారు. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఉపాధ్యక్షురాలు, ఎండీ ఎ.సోని బాల దేవి లీగ్ నిర్వహణకు పూర్తి సహకారం అందించామని తెలిపారు. రగ్బీ ఇండియా అధ్యక్షుడు రాహుల్ బోస్ ఈ సీజన్‌లో 20 దేశాల ఆటగాళ్లు పాల్గొంటున్నారని, మహిళల పోటీ ప్రవేశపెట్టడం చారిత్రాత్మకమని చెప్పారు. జీఎంఆర్ స్పోర్ట్స్ సిఎంఓ సుజాయ్ గంగూలీ భారతదేశంలో ప్రపంచ స్థాయి రగ్బీ వ్యవస్థ నిర్మాణానికి సీజన్-2 కీలక ముందడుగని పేర్కొన్నారు.

# వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండాలి: సీపీ బి సుమతి




**అల్వాల్:**వర్షాకాలంలో వర్షపు నీటి నిల్వలు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, వర్షపు నీరు నిలిచి ఉన్న ప్రాంతాలలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్ బి సుమతి సూచించారు. అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫాదర్ బాలయ్య నగర్, టీసీఎస్ అయాన్ డిజిటల్ ముందు, లయోలా కాలేజీ రోడ్డులో " మీసురక్షలో భాగంగా సురక్షిత ప్రయాణాలు - ప్రాణాలను కాపాడతా యి" అనే నినాదంతో మాన్సూన్ అలర్ట్ కార్యక్రమం నిర్వహించారు. మీరు నిలిచి ఉన్న ప్రాంతాలలో తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషన ర్ వినయ్ కృష్ణారెడ్డి, జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్, అల్వాల్ డీసీ భోగేశ్వర్లు, ట్రాఫిక్ డీసీపీ రాహుల్ రెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు, సీఐ ప్రశాంత్ పాల్గొన్నారు. వర్షాకాలంలో సురక్షిత ప్రయాణం ప్రతి ఒక్కరి బాధ్యత అని అధికారులు పేర్కొన్నారు.

# భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం

## - ఈఓ వెంకటయ్య



**వలిగొండ:** వలిగొండ మండలంలోని వెంకటాపురం గ్రామంలో ఉన్న శ్రీమత్స్యగిరిలక్ష్మీనరసింహస్వామి ఆలయ నూతన కార్యనిర్వహణాధి కారిగా కొత్తపెల్లి వెంకటయ్య బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంతో పాటు పూజా కైంకర్యాలు నిరంతరం నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఆలయ అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తానని పేర్కొన్నారు.

# శ్రీ గురుపీఠం ప్రథమ వార్షికోత్సవ వేడుకలు




**శివ్వంపేట:** అనతి కాలంలోనే భక్తులతో విశేష పూజలు అందుకుంటూ, భక్తుల యొక్క కొంగు బంగారంగా వీరాజిల్లుతూ ఇక్కడికి వచ్చే భక్తుల మనోవాంఛలు నెరవేర్చే కోవెలగా కేవలం సంవత్సర కాలంలో శ్రీ గురుపీఠం ప్రత్యేక గుర్తింపు పొందింది అనీ చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు. శివ్వంపేట మండలం గూడూరు గ్రామ శివారులో కొలువైన శ్రీ గురుఫీఠంలో శ్రీదత్తాత్రేయ పంచాయతనం గురుపరంపర పంచవటి సహిత శ్రీ షిరిడి సాయిబాబా దేవతామూర్తుల విగ్రహ, యంత్ర ప్రతిష్ట జరుపుకొని సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా, ఈ నెల 23న , 24న బుధ వారం రోజులల్లో శ్రీ గురుపీఠం ప్రథమ వార్షికోత్సవ వేడుకలు కనుల పండుగగా, వైభవోపేతం వేడుకలు నిర్వహించనున్నట్లు అందుకు తగిన విధంగా ఏర్పాట్లు జరుగుతున్నాయని ప్రముఖ యజుర్వేద వేద పండి తులు, శ్రీ గురుపీఠం ట్రస్ట్ సభ్యులు శాస్త్రుల వామనశర్మ తెలిపారు. వారు మాట్లాడుతూ. శ్రీ గురుఫీఠం ప్రథమ వార్షికోత్సవ వేడుకలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. 23 నవమి రోజున ఉదయం 9 గంటలకు కార్యక్రమ సంకల్పం మహా గణపతి పూజ, పుణ్యాహవాచనం, రుత్వీష్వవరణం, పంచగవ్య ప్రాశన, నవగ్రహ మఖము, వాస్తు మండల ప్రతిష్ట, ప్రధాన దేవతా మండల సర్వతో భద్ర మండల స్థాపన, ఇదే రోజున మధ్యాహ్నం 3 గంటల నుండి నవగ్రహ, వాస్తు, మండల దత్తాత్రేయ సాయి బాబా మూలమంత్ర హోమము, సర్వతో భద్ర మండల హోమాలు, సాయంత్రం 6 గంటలకు ప్రదోష మహా పూజ "విశేష హారతి" 'మంత్ర పుష్పము' భక్తులకు తీర్థప్రసాద వితరణ జరుగుతుందన్నారు.అదేవిధంగా ఈ నెల 24 బుధవారం దశిమి రోజున ఉదయం 8 గంటల నుండి మూల దేవతా మూర్తులకు విశేష ఫల పంచామృత అభిషేకం గంగా, గోదావరి జలాలతో విశేష వేద సూక్తములతో మహా అభిషేకం పూజ 12 గంటల 30 నిమిషాలకు హిమాలయ సంత్ పరమహంస శ్రీశ్రీశ్రీ వేదానంద సరస్వతి స్వామీజీ కరకమలములతో మహా పూర్ణాహుతి, విశేష హారతి మంత్రపుష్పం ఆతరువాత భక్తులకు తీర్థ ప్రసాదాల వినియోగం, ఆ తదుపరి భక్తులకు



అన్నదానం, అలాగే హిమాలయ సంత్ పరమహంస శ్రీశ్రీశ్రీ వేదానంద సరస్వతి స్వామీజీ 'పాదపూజ, భక్తులకు గురు సందేశం, పరమ గురువుల ఆశీస్సులు అందజేయబడతాయని శర్మ తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో శ్రీ గురు పీఠం ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ జిన్నారం పెద్దగాని శివకుమార్ గౌడ్, అర్చకులు శాస్త్రుల శ్రీహర్షశర్మ, నటరాజ శర్మ లతోపాటు శ్రీ గురుఫీఠం ట్రస్ట్ సభ్యులు జిన్నారం పెద్దగౌని రమాదేవి, జిన్నారం పెద్దగౌని సూర్యకుమార్ గౌడ్, ఎల్లమ్మగూడెం రమణ గౌడ్, జీ. శ్రీనివాస్ గౌడ్, రాజం భిక్షపతి యాదవ్, మారేళ్ళ మోహన్ రావు, ఇతర ట్రస్ట్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కిస్మత్‌పూర్ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా అక్షరాభ్యాస కార్యక్రమం



**రాజేంద్రనగర్:** కిస్మత్‌పూర్ ప్రభుత్వ పాఠశాలలో అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిస్మత్‌పూర్ మాజీ ఉ పసర్పంచ్,బీజేపీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడు నిరుడు శేఖర్ ముదిరాజ్ పాల్గొని చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి చదువులకు శ్రీకారం చుట్టారు. అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసి విద్య ప్రాముఖ్యతను వివరించారు. చిన్నారులు నాణ్యమైన విద్యను అందించి ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయుల పైనే ఉ ందన్నారు. విద్యార్థుల భవిష్యత్ అభివృద్ధికి తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. విద్య సమాజ అభివృద్ధికి పునాదిగా నిలుస్తుందని,ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యా అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని నిరుడు శేఖర్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉ పాధ్యాయులు, తల్లిదండ్రులు,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# రాజీయే రాజమార్గం.. మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి..

**- లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వర న్యాయం..**

**- జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు,.**

**మెదక్ జిల్లా:** ఈ నెల 20వ తేదీ శనివారం నిర్వహించనున్న రెండవ జాతీయ మెగా లోక్ అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ కోరారు. లోక్ అదాలత్ ద్వారా రాజీ పడదగిన కేసులను పరస్పర అంగీకారంతో త్వరితగతిన పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన వివాదాలు, కుటుంబ మరియు వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం కేసులు, చెక్ బౌన్స్ కేసులు తదితర అంశాల్లో ఇరువర్గాలు రాజీ ద్వారా సమస్యలను పరిష్కరించుకోవచ్చన్నారు. చిన్న చిన్న వివాదాలను పెద్ద కక్షలుగా మార్చుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయం, ధనం వృథా చేసుకోవద్దని సూచించారు. "రాజీయే రాజమార్గం" అని పేర్కొంటూ, న్యాయశాఖ కల్పించిన ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగిం చుకుని తమ వివాదాలకు శాశ్వత పరిష్కారం పొందాలని కోరారు. జిల్లాలోని పోలీస్ అధికారులు, కోర్టు విధులు



నిర్వహించే పోలీస్ సిబ్బంది రాజీ పడదగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి అవగాహన కల్పిస్తారని తెలిపారు. తమ కేసుల్లో రాజీ కావాలనుకునే వారు సంబంధిత పోలీస్ అధికారులను సంప్రదించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు త్వరితగతిన న్యాయం అందుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని స్నేహపూర్వక వాతావరణంలో వివాదాలను ముగించుకోవాలని ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు విజ్ఞప్తి చేశారు.

# సిర్పూర్ (యు) ప్రాథమిక పాఠశాలలో ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం

**న్యూస్,** :సిర్పూర్ (యు) మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నూతన విద్యా సంవత్సరం సందర్భంగా సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆత్రం దత్తు ఆధ్వర్యంలో, గ్రామ సర్పంచ్ ఆత్రం ఓం ప్రకాష్, ఉపసర్పంచ్ పెందోర్ రామారావు సమక్షంలో ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. గ్రామంలోని చిన్నారులను బడిబాట పట్టించి విద్య పట్ల ఆసక్తి పెంపొందించేందుకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై తమ పిల్లలను పాఠశాలకు తీసుకువచ్చారు. సర్పంచ్ ఆత్రం ఓం ప్రకాష్ చేతుల మీదుగా చిన్నారులతో పలకలపై తొలి అక్షరాలు దిద్దించి అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం విద్య యొక్క ప్రాముఖ్యతను చిన్నారులకు, తల్లిదండ్రులకు వివరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, మెరుగైన విద్యా వాతావరణం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆత్రం దత్తు మాట్లాడుతూ నూతనంగా చేరిన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయ బృందం



కృషి చేస్తుందని, తల్లిదండ్రులు కూడా పిల్లల చదువుపై నిరంతరం శ్రద్ధ వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆత్రం దౌలత్‌రావు, జడ్పీహెచ్‌ఎస్ సీనియర్ ఉపాధ్యాయుడు ఏనుగుల భూమన్న, ఉపాధ్యాయులు కవిత, స్వప్న, షాహీనాజ్, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేసే అక్షరాభ్యాస కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.

# హైస్కూల్ సీట్ల కొరతతో పేద విద్యార్థుల చదువులకు ఆటంకం:బీఆర్ఎస్

**- కాటేదాన్‌లో ఆరో తరగతి ప్రవేశాల కోసం తల్లిదండ్రుల ఆందోళన**

**- అదనపు తరగతి గదులు,సీట్లు పెంచాలని వెంకటేష్ డిమాండ్**

**రాజేంద్రనగర్:** నియోజకవర్గంలోని కాటేదాన్ డివిజన్‌లో ప్రభుత్వ హైస్కూల్‌లలో సీట్ల కొరత కారణంగా విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్ ఆరోపించారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ఐదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు ఆరో తరగతిలో ప్రవేశం కల్పించేందుకు తగిన సీట్లు లేకపోవడం వల్ల పేద కుటుంబాలు ఆందోళన చెందుతున్నాయని తెలిపారు. విడుదల చేసిన ఓ పత్రిక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ. ప్రైవేట్ పాఠశాలల్లో పిల్లలను చేర్పించే ఆర్థిక స్థోమత లేని కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో సీట్లు లేకపోవడం,ప్రైవేట్ పాఠశాలల



ఫీజులు భరించలేకపోవడం వల్ల కొంతమంది విద్యార్థులు చదువుకు దూరమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంపై ప్రత్యేక దృష్టి సారించి కాటేదాన్ ప్రాంతంలోని ప్రభుత్వ హైస్కూల్‌లలో అదనపు తరగతి గదులు నిర్మించి, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సీట్లు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రతి విద్యార్థికి విద్య హక్కు కల్పించేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# సంప్రదాయ పంటల సాగుకు ప్రోత్సాహం

**- రైతులకు చిరుధాన్యాల విత్తనాల పంపిణీ**

సిర్పూర్ (యూ) మండలంలోని పలు గ్రామాల్లో సంప్రదాయ పంటల సాగును ప్రోత్సహించేందుకు బోలి చేతో ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతులకు చిరుధాన్యాల (మిల్లెట్స్) విత్తనాలను పంపిణీ చేశారు. కోహినూర్, సిడాం గూడ, సోముగూడ, తాటిగూడ, అద్పునూర్, చాప్రి, భీమన్ గుట్ట, సాముగూడ గ్రామాలకు చెందిన రైతులకు ఈ విత్తనాలను అందజేశారు. ఫౌండేషన్ బోర్డు సభ్యులు సిడాం కిరణ్, ఆత్రం మోతిరామ్ గ్రామాలను సందర్శించి రైతులతో సమావేశమై సంప్రదాయ పంటల ప్రాధాన్యతను వివరించారు. మారుతున్న ఆహారపు అలవాట్లు, ఆరోగ్య సమస్యల నేపథ్యంలో చిరుధాన్యాల వినియోగం పెరుగుతోందని, వాటి సాగు రైతులకు ఆర్థికంగా కూడా లాభదాయకమని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పోషక విలువలు అధికంగా ఉండే చిరుధాన్యాల సాగును ప్రోత్సహించి గ్రామీణ వ్యవసాయానికి కొత్త ఊపునివ్వాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. రైతులు అందించిన



విత్తనాలను సద్వినియోగం చేసుకుని అధిక దిగుబడులు సాధించి, మంచి ఆదాయం పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు, గ్రామాల రైతులు, యువకులు పాల్గొన్నారు. రైతుల్లో సంప్రదాయ పంటల సాగుపై అవగాహన పెంచడంతో పాటు ఆరోగ్యకరమైన ఆహార వ్యవస్థను ప్రోత్సహించే దిశగా ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని నిర్వాహకులు తెలిపారు.

# ఎదులపాడ్ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యేకు వినతి

**తిర్యాణి:** ఎదులపాడ్ గ్రామపంచాయతీ పరిధిలోని పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాయి సెంటర్ సర్మేడి మడావి అంబరావు ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మిని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1ఆర్ మైనర్ కెనాల్ పరిధిలో అటవీ ప్రాంతంలోని కల్వర్టుకు గండి పడటంతో సాగునీటి సరఫరాపై రైతులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. ఇరిగేషన్ శాఖ సర్వే నిర్వహించి టెండర్ ప్రక్రియ పూర్తి చేసినప్పటికీ అటవీ శాఖ అనుమతుల సమస్యతో పనులు ప్రారంభం కాలేదని వివరించారు. దీంతో రైతుల్లో భయాందోళనలు నెలకొన్నాయని పేర్కొన్నారు. అలాగే ఎదులపాడ్ గ్రామంలో చిక్రం సూరు ఇంటి సమీపంలో నూతన కల్వర్టు నిర్మాణానికి మంజూరు కల్పించాలని కోరారు. సమస్యలపై ఎమ్మెల్యే కోవా లక్ష్మి సానుకూలంగా



స్పందించి, 1ఆర్ మైనర్ కెనాల్ అంశంపై వెంటనే జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిక్రం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లాపురం గ్రామస్థులకు ఇందిరమ్మ ఇళ్ళు, ఇంటి స్థలం ఇచ్చి తీరుతాం

**- పినపాక ఎమ్మెల్యే పాయం హామీ**

**పినపాక:** పినపాక మండలంలోని పోట్లపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఎల్లాపురం గ్రామస్థులు తమ సమస్యలుపై ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కలిశారు. గత కొన్నేళ్లుగా ప్రమాదకరంగా మారిన పెద్ద వాగు పక్కన ఉంటూ బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నామని, ఏ క్షణంలో ఏ ప్రమాదం వస్తుందో తెలియక ఏళ్లుగా ఎదురు చూస్తున్నామని మొర పెట్టుకున్నారు. వారి సమస్యలు, పడుతున్న ఇబ్బందులు తెలుసుకుని ఎల్లాపురం గ్రామస్థలను అక్కడి నుంచి ఖాళీ చేయించి, సురక్షిత ప్రాంతంలో ఇంటి స్థలం, ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయించి వారి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తానని ఎమ్మెల్యే హామీ ఇవ్వడంతో గ్రామస్థులు ఆనందం, హర్షం వ్యక్తం



చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన అభ్యుదయ సంఘం జిల్లా అధ్యక్షుడు గొగ్గల రామకృష్ణ, గిరిజన సంఘం మండల అధ్యక్షుడు కొమరం శ్రీను, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# యదేచ్ఛగా.. నల్ల మట్టి రవాణా..!?

**వేములపల్లి:** నల్ల మట్టి రవాణా రాత్రి వేళలో యదేచ్ఛగా కొనసాగుతు ంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 6 గంటల వరకే రవాణా కొనసాగించాలి. సూర్యాపేట జిల్లా కేతపల్లి మండలం చెరుకుపల్లి గ్రామ చెరువు నుండి నల్లమట్టిని అక్రమంగా వేములపల్లి మండలం లోని భీమారం సూర్యాపేట రహదారిపై రవాణా కొనసాగుతుంది. ఈ రవాణా పై అధికారులు స్పందించకపోవడంతో ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని రావు వారి గ్రామం శివారులో ఉన్న ఇటుక బట్టీలకు ఈ మట్టిని తరలిస్తున్నారు. ఇక్కడ రాత్రి 8 గంటల సమయంలో పోలీసులు వాహనాల తనిఖీలు చేస్తున్నారు. ద్విచక్ర వాహనాలు కార్లను మాత్రమే తనిఖీ చేస్తున్నారని



నైట్ టైం లో నడిచే మట్టి టిప్పర్లను చూసి చూడనట్లు వదిలేస్తున్నారని వాహనదారులు చర్చించుకుంటున్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై అవగాహన ఏవో దీపిక

**నర్సాపూర్** :ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించడం జరిగిందని ఏవో దీపిక పేర్కొన్నారు. నర్సాపూర్ మండలంలోని జక్కపల్లి గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారిని దీపిక మాట్లాడుతూ.. నేషనల్ మిషన్ ఆన్ నాచురల్ ఫామింగ్ అనే కేంద్ర ప్రభుత్వం పథకం కింద జక్కపల్లి గ్రామాన్ని ఎంచుకోవడం జరిగిందని, ఈ పథకంలో భాగంగా రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు నిర్వహించి గ్రామంలో 125 మంది రైతులను ఎంపిక చేశామన్నారు. వారిని ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లించే ప్రయత్నం చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భరత్ కుమార్,ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్,వ్యవసాయ విస్తరణ అధికారిని తేజస్విని, పంచాయతీ సెక్రటరీ శ్రావణి మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.



# మెట్రో రెండో దశ విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం కృషి

## ప్రభుత్వ విప్ వేముల వీరేశం



నకిరేకల్: తెలంగాణ రాష్ట్రానికి దూరదృష్టి కలిగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణ అంశంలో ఎంతో గొప్ప ప్రయత్నం చేస్తున్నారని ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. సిఎల్పీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ భారతదేశంలోనే హైదరాబాద్ రెండో అతిపెద్ద అభివృద్ధి చెందుతున్న నగరంగా ఎదుగుతున్న ఈ సమయంలో, తెలంగాణ గుండెకాయ అయిన హైదరాబాద్ నగర ప్రజలకు మెరుగైన ప్రయాణ సౌకర్యాలు అందించాలనే లక్ష్యంతో మెట్రో రెండో దశ విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. మెట్రో మొదటి దశను ఎల్అండ్టీ సంస్థ పూర్తి చేసిన తర్వాత, ఆ సంస్థ భారీ అప్పులతో నష్టాల్లో నడుస్తున్న కారణంగా రెండో దశ విస్తరణకు ముందుకు రావడం కష్టమైపోయిందన్నారు. ఈ పరిస్థితుల్లో ముఖ్యమంత్రి గారు దూరదృష్టితో ఆలోచించి, సుమారు ముప్పై వేల కోట్ల విలువైన మెట్రో ప్రాజెక్టును పదిహేను వేల కోట్లకు తెలంగాణ ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకురావడానికి గొప్ప నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు కోసం తెలంగాణ ప్రభుత్వం ఆర్ బీఐ గ్యారెంటీతో సుమారు పదమూడు వేల ఐదు వందల ముప్పై తొమ్మిది కోట్ల రూపాయలను నాలుగు శాతం వడ్డీతో సమీకరించి, మెట్రోను ప్రజలకు మరింత ఉపయోగకరంగా, లాభదాయకంగా మార్చే దిశగా ముందుకు సాగుతోందన్నారు. ప్రభుత్వం టేకోవర్ చేసిన మొదటి రోజు నుంచే మెట్రో లాభాల్లోకి వచ్చేలా ప్రణాళికలు రూపొందించడం నిజంగా అభినందనీయమన్నారు. హైదరాబాద్ నగర అభివృద్ధి, ప్రజల ప్రయాణ సౌకర్యం, భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి చేస్తున్న ఈ కృషిని రాష్ట్ర ప్రజలందరూ అభినందిస్తున్నారని చెప్పారు. అయితే తెలంగాణ ప్రభుత్వానికి వస్తున్న మంచి పేరును తట్టుకోలేక కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఈ నిధుల విడుదలను అడ్డుకుంటున్నారని సీఎం స్పష్టం చేసినట్లు తెలిపారు. అప్పట్లో డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా పనిచేసిన జైపాల్ రెడ్డి గారు హైదరాబాద్ మెట్రో ప్రాజెక్టుకు కేంద్ర సహకారం అందించి నగర అభివృద్ధికి తోడ్పడ్డారని గుర్తుచేశారు. కానీ నేడు తెలంగాణ ప్రయోజనాల విషయంలో కేంద్ర ప్రభుత్వం సహకరించకుండా వ్యవహరించడం బాధాకరమన్నారు. కిషన్ రెడ్డిని ప్రశ్నించాల్సిన సమయంలో బీఆర్ఎస్ నాయకుడు కేటీఆర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిని విమర్శించడం ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. రెండో దశ మెట్రో విస్తరణకు అనుమతి ఇవ్వాల్సింది కేంద్ర ప్రభుత్వమే. అలాంటప్పుడు కేంద్రాన్ని ప్రశ్నించకుండా రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించడం వెనుక రాజకీయ ప్రయోజనాలున్నాయనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయని అన్నారు. కేటీఆర్ ని మేము సూటిగా అడుగుతున్నామని మెట్రో రెండో దశ విస్తరణకు కేంద్రం అడ్డంకులు సృష్టిస్తున్న విషయం నిజం కాదా? తెలంగాణ ప్రజలకు అవసరమైన ప్రాజెక్టులకు అనుమతులు, నిధులు తీసుకురావడంలో బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులను ప్రశ్నించాల్సిన బాధ్యత మీపై లేదా?" అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రయోజనాల కోసం నిజాయితీగా, చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని కొనియాడారు. ముప్పై వేల కోట్ల విలువైన ఆస్తిని పదిహేను వేల కోట్లకు రాష్ట్రానికి సంపదగా తీసుకురావడం సాధారణ విషయం కాదని, ఇది తెలంగాణ భవిష్యత్తుకు పెట్టుబడని అన్నారు. రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ప్రజలు ఎవరు తెలంగాణ ప్రయోజనాల కోసం పనిచేస్తున్నారో, ఎవరు రాజకీయాల కోసం అడ్డంకులు సృష్టిస్తున్నారో స్పష్టంగా గుర్తిస్తారని, తెలంగాణ అభివృద్ధిని అడ్డుకునే శక్తులకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. అసెంబ్లీలోనే కేటీఆర్ గతంలో కేంద్ర మంత్రులను కలిసేందుకు సమయం ఇవ్వడం లేదని, కేంద్రం స్పందించడం లేదని చెప్పిన విషయాన్ని ప్రజలు మర్చిపోలేదన్నారు. ఇప్పుడు ముఖ్యమంత్రి ఎన్నిసార్లైనా ఢిల్లీ వెళ్లి రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాడుతున్న సమయంలో ఆయన ప్రయత్నాలను అభినందించాల్సింది పోయి విమర్శించడం సరైంది కాదన్నారు.

# సైబర్ క్రైమ్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## సైబర్ క్రైమ్ పట్ల కామారెడ్డి పోలీసుల సూచనలు




కామారెడ్డి: నగరంలో రోజురోజుకు ఆన్‌లైన్ ట్రేడింగ్,టాస్క్ ఆధారిత పెట్టుబడి మోసాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి అందుకు సైబర్ క్రైమ్ నేరాల మోసాల పట్ల జిల్లా పోలీసులు పలు సూచనలు చేశారు. సైబర్ క్రైమ్ నేరాల మోసాల పట్ల పోలీసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియా, టెలిగ్రామ్, వాట్సాప్‌లలో తాము "ఫైనాన్షియల్ అడ్వైజర్స్" అని చెప్పుకుంటూ వచ్చే ముఠాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ ఉచితంగా లేదా కేవలం క్లిక్‌లకే ఎవరూ డబ్బులు ఇవ్వరు. కమిషన్ ఇస్తామంటూ ముందే డబ్బులు డిపాజిట్ చేయమంటే అది 100% మోసమే. లి ఒకవేళ ఇలాంటి మోసానికి గురైతే ఆలస్యం చేయకుండా వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేయాలి లేదా www.cybercrime.gov.in లో ఫిర్యాదు చేయాలని అన్నారు. గమనిక: "ఆశ దురాశగా మారి, ఆపై సర్వస్వం కోల్పోయేలా చేసే" ఇలాంటి ఆన్‌లైన్ ఉచ్చుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమ త్తంగా ఉండాలి. తెలియని లింకులను క్లిక్ చేయడం, గుర్తుతెలియని ఖాతాలకు డబ్బులు పంపడం తక్షణమే ఆపాలి. కొన్ని ఉదాహరణలు మీకోసం సులభంగా డబ్బు సంపాదించే ఆశ.. వైజాగ్‌లో రూ. 42 లక్షలు ముంచేసిన సైబర్ కేటుగాళ్లు! విశాఖపట్నం: పార్ట్-టైమ్ ఉద్యోగాలు, ఆన్‌లైన్ రివ్యూల పేరుతో నగరంలో సైబర్ మోసాలు రోజు రోజుకూ పెచ్చుమీరిపోతున్నాయి. గూగుల్ లేదా సోషల్ మీడియాలో హోటళ్లు, రెస్టారెంట్లకు రేటింగ్స్ ఇస్తే చాలు.. ఇంట్లో కూర్చునే వేలల్లో సంపా దించ వచ్చంటూ నమ్మించి, విశాఖపట్నం పరిసర ప్రాంతాల్లో సుమారు 20 మందికి పైగా అమాయకుల నుండి సైబర్ ముఠాలు ఏకంగా రూ. 42 లక్షలకు పైగా గుంజినట్లు తాజా నివేదికలు వెల్లడిస్తున్నాయి. మోసం జరిగింది ఇలా (Modus Operandi): మొదటి అడుగు (ఉచితంగా డబ్బులులి): బాధితులకు ముందుగా గుర్తు తెలియని వ్యక్తుల నుండి వాట్సాప్ (WhatsApp) లేదా టెలిగ్రామ్ (Telegram) లో మెసేజ్‌లు వస్తాయి. "కొన్ని లింకులు ఇస్తాం, వాటిని క్లిక్ చేసి హోటళ్లకు 5-స్టార్ రేటింగ్ ఇస్తే చాలు.. రోజుకు రూ. 1000 నుండి రూ. 3000 సంపాదించ వచ్చు" అని ఆశ చూపుతారు. ప్రారంభంలో నమ్మకం కలిగించడానికి నిజంగానే చిన్న మొత్తంలో (రూ.150 - రూ. 500) కమిషన్ ఖాతాల్లో వేస్తారు. రెండవ అడుగు (నమ్మకం కుదరడం): డబ్బులు నిజంగానే వస్తున్నాయని నమ్మిన తర్వాత, బాధితులను ఒక ప్రత్యేకమైన టెలిగ్రామ్ గ్రూప్‌లోకి చేరుస్తారు.

అక్కడటాస్క్‌ల స్థాయిని పెంచుతారు. మూడవ అడుగు (పెట్టుబడి పేరుతో వల): "మీరు రూ.10,000 పెట్టుబడి పెడితే, మీకు 30% కమిషన్‌తో కలిపిరూ. 13,000రీఫండ్ వస్తుంది" అని చెప్తారు. ఇలా ఎక్కువ లాభాల కోసం బాధితులు పెద్ద మొత్తంలో డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేయడం మొదలుపె డతారు. తీరా భారీగా డబ్బులు జమ అయ్యాక, ఆస్కామర్లు అకౌంట్లను బ్లాక్ చేసి డబ్బులతో పారిపోతారు. ఒక బాధితురాలి కథ: రూ. 6 లక్షలు గోవిందా!లి వైజాగ్‌కు చెందిన ఒక మహిళకు ఇలాగే వాట్సాప్‌లో మెసేజ్ వచ్చింది. హోటళ్లకు రేటింగ్‌లు ఇస్తూ మొదట్లో కొద్దిగా సంపాదించింది. ఆ తర్వాత కేటుగాళ్లు ఆమెను టెలిగ్రామ్ గ్రూప్‌లోకి మార్చి, 30శాతం కమీషన్ వస్తుందని నమ్మించారు. భారీ లాభాల ఆశతో ఆమె ఏకంగా రూ. 6 లక్షల కంటే ఎక్కువ మొత్తాన్ని స్కామర్ల ఖాతాల్లోకి బదిలీ చేసింది.

# గీతంలో ప్రాజెక్టు అసోసియేట్ అవకాశం

## - పరిశోధనా ప్రాజెక్టు కింద దరఖాస్తులను ఆహ్వానిస్తున్న ప్రధాన పరిశోధకురాలు

పటాన్ చెరు: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని స్కూల్ ఆఫ్ సైన్స్, అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ (ఏఎన్ఆర్ఎఫ్) వారి అడ్వాన్స్ రీసెర్చ్ గ్రాంట్ (ఏఆర్జీ) పథకం ద్వారా నిధులు సమకూర్చే ఒక ప్రతిష్టాత్మక పరిశోధన ప్రాజెక్టు కింద ప్రాజెక్ట్ అసోసియేట్ పదవికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 'టమాటా మొక్కల వ్యాధికారకాలను ఎదుర్కోవడానికి నియంత్రిత శిలీంధ్రనాశక పంపిణీ కొరకు ప్రేరక-ప్రతిస్పందన జీవఅనుకరణ సిలికా-చిటోసాన్ నానో వాహకాలు' అనే శీర్షికతో ఈ పరిశోధన ప్రాజెక్టును చేపడుతున్నా మన్నారు. అధునాతన నానోటెక్నాలజీ ఆధారిత పరిష్కారాల ద్వారా మొక్కల వ్యాధుల నిర్వహణ కోసం వినూత్నమైన, సుస్థిరమైన పద్ధతులను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలియజేశారు. ఈ పరిశోధన ప్రాజెక్టు గీతం హైదరాబాదు ప్రాంగణంలో, ప్రధాన పరిశోధకురాలు డాక్టర్ టి.స్వరూప రాణి, సహ-ప్రధాన పరిశోధకురాలు డాక్టర్ గౌసియా బేగం పర్యవేక్షణలో నిర్వహించనున్నారు. మైక్రోబయాలజీ, బయోటెక్నాలజీ, వ్యవసాయ శాస్త్రాలు, బయోకెమిస్ట్రీ,నానోటెక్నాలజీ, లైఫ్ సైన్సెస్ లేదా సంబంధిత విభాగాలలో ఎమ్మెస్సీ డిగ్రీ ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని పేర్కొన్నారు. మొక్కల శిలీంధ్ర వ్యాధికారకాలను నిర్వహించడం, నానోమెటీరియల్ సంశ్లేషణ, లక్షణాల నిర్ధారణ, గ్రీన్ హౌస్ ప్రయోగాలు, మాలిక్యులర్ బయాలజీ టెక్నిక్ లలో అనుభవం ఉన్న దరఖాస్తుదారులకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఈ నియామకం ప్రారంభంలో ఒక ఏడాదికి ఉంటుందని, సంతృప్తికరమైన పనితీరు, ప్రాజెక్టు అవసరాలకు లోబడి,



గరిష్టంగా మూడేళ్ల వరకు పొడిగించబడుతుందని స్పష్టీకరించారు. ఎంపికైన అభ్యర్థికి, తొలి ఏడాది నెలకు 30 వేల రూపాయల ఫెలోషిప్ తో పాటు ఇంటి అద్దె భత్యం (హెచ్ఆర్ఏ) లభిస్తుందన్నారు.

సిలికా-చిటోసాన్ ఆధారిత నానో క్యారియర్ల అభివృద్ధి, లక్షణాల నిర్ధారణ,శిలీంధ్రనాశక ఫార్ములేషన్ అధ్యయనాలు, శిలీంధ్రనాశక సామర్థ్య మదింపు, వ్యాధికారక సంబంధిత పరిశోధనలు, వ్యాధి నియంత్రణ వ్యూహాల గ్రీన్ హౌస్ మూల్యాంకనంలో ప్రాజెక్టు అసోసియేట్ చురుకుగా పాల్గొనాల్సి ఉంటుందని వెల్లడించారు.

ఆసక్తిగల అభ్యర్థులు ఇటీవలి బయోటా, వారి పరిశోధనా ఆసక్తులు, సంబంధిత అనుభవాన్ని వివరిస్తూ ఒక సంక్షిప్త లేఖతో పాటు విద్యా సర్టిఫికెట్ల నకళ్లను డాక్టర్ స్వరూప రాణి ఈమెయిల్ stirupaa@gitam.eduకు, ఈనెల 22వే తేదీలోగా పంపాలని సూచించారు. ఎంపికైన అభ్యర్థులకు ఈమెయిల్ ద్వారా తెలియజేసి, ఆన్ లైన్ ఇంటర్వ్యూకు పిలుస్తారని తెలిపారు. మరిన్ని వివరాల కోసం ప్రధాన పరిశోధకురాలిని సంప్రదించాలని ఆ ప్రకటనలో సూచించారు.


# శెట్పల్లిలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి: కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండలంలోని సెట్ పల్లి అంగన్వాడి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సందర్శించి సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి పలకలు బలోపాలను అందజేశారు. బడి బాట కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ సామూహిక అక్షరాభ్యాస కార్య క్రమంలోపాల్గొని చిన్నారులకు అక్షరాభ్యాస చేయించి పలుక బలుపా లను అందజేసి విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు.

లింగంపేట మండలంలోని శెట్‌పల్లి లోని జిల్లా పరిషత్ అంగన్‌వాడీ కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు నోట్‌బుక్స్, పాఠ్యపుస్తకా లను పంపిణీ చేసి వారి విద్యాభివృద్ధికి అవసరమైన ప్రోత్సాహాన్ని అందిం చారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాస కార్య క్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి పలక, బలపాలను అందజేశారు. చిన్ననాటి నుంచే విద్యపై ఆసక్తి పెంపొందించేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ప్రతిచిన్నారి నాణ్యమైన విద్యను పొందేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల హాజరు, అభ్యాస నైపుణ్యాల పెంపు, ప్రాథమిక విద్య బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచిం చారు. అనంతరం విద్యా రంగంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని సన్మానించి అభినందించారు. అనంతరం గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన ప్లాస్టిక్ నియంత్రణ కేంద్రాన్ని సందర్శించారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పిస్తూ, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు.

# నిరుపేద విద్యార్థికి ఎన్ ఆర్ ఐ చేయూత



ముధోల్:నిర్మల్ జిల్లా ముధోల్ మండల కేంద్రానికి చెందిన విలేఖరి ఆకుల తిరుపతి గౌడ్-సరస్వతీ కుమార్తె ఆకుల నవ్యశ్రీ గౌడ్ (ప్రస్తుతం అమెరికాలో ఉద్యోగం చేస్తున్నారు) ముధోల్ మండల కేంద్రము లోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో 3.వ తరగతి చదువుతున్న పేద విద్యార్థులు ఠాకూర్ నవ్యశ్రీ తం/-రాజు సింగ్,వరుణ్ తేజ్ గౌడ్ తం/- బాలాజీ ల యొక్క 2026-27 విద్యాసంవత్సరం వార్షిక ఫీజు 32400/-రూపాయలు చెల్లించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆకుల నవ్యశ్రీ గౌడ్ చరవాణిలో పాఠశాల ప్రధానోపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యా దానం మహాదానం గా భావించి ప్రతి సంవత్సరం పేద విద్యార్థులను గుర్తించి వారి యొక్క పూర్తి ఫీజు చెల్లించడం జరుగుతుందన్నారు. తాను కూడా పేదరికం నుండే వచ్చి కష్టపడి చదివి ఈ రోజు అమెరికాలో ఉన్నతోద్యోగంలో కొనసాగుతున్నాన్నారు. ఈ సంవత్సరం మా అమ్మమ్మ కీ.శే.ముష్కం వినోద , మా తాతయ్య కీ.శే. ఆకుల సత్యనారాయణ గౌడ్ గార్ల జ్ఞాపకార్థం ఇద్దరు పేద విద్యార్థులను ఎంపిక చేసి వారికి తనవంతుగా ఆర్థిక సహకారం అందించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్ ఆర్ ఐ ఆకుల నవ్యశ్రీ గౌడ్ కు, అందుకు ప్రోత్సహిస్తున్న వారి తల్లిదండ్రులను పాఠశాల కమిటీ సభ్యుల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

# యూరియా పంపిణీ కేంద్రాలు నిల్వలా విక్రయాలపై ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎస్పీ

నాగర్ కర్నూల్: నాగర్‌కర్నూల్ పట్టణంలోని గ్రోమోర్ క్రిమిసంహారక మందుల విక్రయ కేంద్రం, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్), ప్రైవేట్ ఎరువుల విక్రయ కేంద్రాలను జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్‌తో కలిసి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ సందర్శించి యూరియా నిల్వలు, ఆన్‌లైన్ పంపిణీ విధానాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ముందుగా గ్రోమోర్ ఎరువుల విక్రయ కేంద్రాన్నిసందర్శించిన కలెక్టర్ అక్కడ అందుబాటులో ఉన్న యూరియా నిల్వలను పరిశీలించారు. ప్రస్తుతం ఉన్న స్టాక్ పరిమాణం, రైతుల అవసరాలు,రాబోయే రోజుల్లో ఉండే డిమాండ్‌కు అనుగుణంగా నిల్వల నిర్వహణపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా దుకాణంలో నిర్వహిస్తున్న స్టాక్ రిజిస్టర్లు, లైసెన్సులు, మున్సిపల్ అనుమ తులు,నానో యూరియా, నానో డీఏపీ వంటి ఉత్పత్తుల లభ్యతపై కూడా వివరాలు సేకరించారు. జిల్లాలో ఎక్కడా యూరియా కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, రైతులకు నిరంతరాయంగా ఎరువులు అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. రైతుల అవసరాలకు అనుగుణంగా నిల్వలు అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, అక్కడ రైతులకు ఆన్‌లైన్ విధానంద్వారా జరుగుతున్న యూరియా పంపిణీ ప్రక్రియను పరిశీలించారు. రైతుల ఆధార్ ధృవీకరణ, బయోమెట్రిక్ నమోదు, పాయింట్ ఆఫ్‌సేల్ (పీఓఎస్) యంత్రాల ద్వారా జరుగుతున్న విక్రయాల విధానాన్ని పరిశీలించి, ప్రతి రైతుకు ప్రభుత్వ నిబంధనల మేరకు ఎరువులు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పంపిణీ కేంద్రంలో నిర్వహిస్తున్న స్టాక్‌రిజిస్టర్లు, విక్రయాల నమోదులు, రోజువారీ లావాదేవీల వివరాలను కూడా తనిఖీ చేసిన కలెక్టర్, ఎరువుల సరఫరా



మరియు విక్రయాల విషయంలో పూర్తి పారదర్శకత పాటించా లనిస్పష్టం చేశారు. కృత్రిమ కొరత సృష్టించడం, అక్రమ నిల్వలు చేయడం, అధిక ధరలకు విక్రయించడం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. రైతులకు నాణ్యమైన ఎరువులు సకాలంలో అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్న కలెక్టర్, ఖరీఫ్ సాగు కాలంలో ఎరువుల నిల్వలు, సరఫరాపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని తెలిపారు. యూరియా పంపిణీ ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించిన కలెక్టర్, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా కో-ఆపరేటివ్‌అధికారి రఘునాథ్ రావు, ఆర్డీవో సురేష్ బాబు, నాగర్‌కర్నూల్ డివిజన్ వ్యవసాయ శాఖ అధికారి పూర్ణచంద్రారెడ్డి, తహసీల్దార్ తబితా రాణి, సంబంధిత శాఖల అధికారులు, పీఏసీఎస్ ప్రతినిధులు, ఎరువుల విక్రయ కేంద్రాల నిర్వాహకులు తదితరులు ఉన్నారు.

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి - చికిలంమెట్ల అశోక్

చిట్యాల: హైదరాబాదులో ఇందిరా పార్క్ వద్ద జరిగే తెలంగాణ ఉద్యమకారుల మహా ధర్నాను విజయవంతం చేయాలనీ తెలంగాణ మలిదశ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర ప్రచార కార్యదర్శి చికిలంమెట్ల అశోక్ అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల సమావేశం కావలి శ్రీనివాస్ ఇంట్లో తెలంగాణ మలిదశ ఉద్యమకారుల వేదిక చిట్యాల మండల అధ్యక్షులు ఏనుగు నరసింహారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు జరిగిన సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను ఈ రాష్ట్ర ప్రభుత్వం వెంటనేఅమలు చేయాలని అందుకోసం ఉద్యమకారుల గొంతుక ప్రభు త్వానికి వినబడేలా హైదరాబాదులోని ఇందిరాపార్క్ ఎదుట మహాధర్నా నిర్వహిస్తున్నందున



తెలంగాణ రాష్ట్రంలోని నలుమూలల నుండి తెలంగాణ ఉద్యమకారులు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# 'జైలర్ 2' విడుదలపై భారీ చర్చ..!




వినాయక చవితికి ముత్తువేల్ పాండియన్ మాస్ సందడి సూపర్ స్టార్ రజనీకాంత్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'జైలర్ 2' సినిమాపై తాజాగా ఆసక్తికర సమాచారం సినీ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది. భారీ విజయాన్ని అందుకున్న 'జైలర్' చిత్రానికి కొనసాగింపుగా రూపొందుతున్న ఈ భారీ యాక్షన్ చిత్రాన్ని వినాయక చవితి సందర్భంగా విడుదల చేయాలని చిత్రబృందం భావిస్తున్నట్లు సమాచారం. సూపర్ స్టార్ రజనీకాంత్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'జైలర్ 2' సినిమాపై తాజాగా ఆసక్తికర సమాచారం సినీ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది. భారీ విజయాన్ని అందుకున్న 'జైలర్' చిత్రానికి కొనసాగింపుగా రూపొందుతున్న ఈ భారీ యాక్షన్ చిత్రాన్ని వినాయక చవితి సందర్భంగా విడుదల చేయాలని చిత్రబృందం భావిస్తున్నట్లు సమాచారం. 'టైగర్ కా హుకుం' అంటూ ముత్తువేల్ పాండియన్ పాత్రలో మరోసారి ప్రేక్షకులను అలరించేందుకు రజనీకాంత్ సిద్ధమవుతున్నారని టాక్ వినిపిస్తోంది. మొదటి భాగంలో ఆయన శైలి, పోరాట సన్నివేశాలు, సంభాషణలు ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. ఈసారి ఆ పాత్రను మరింత శక్తివంతంగా చూపించనున్నట్లు తెలుస్తోంది.

## మోడలింగ్‌లోనే సవాళ్లు ఎక్కువ : రుక్మిణీ వసంత్



అతి తక్కువ కాలంలో శాండిల్‌వుడ్ నుంచి బాలీవుడ్ స్థాయికి ఎదిగిన కథానాయకి రుక్మిణీ వసంత్. ప్రస్తుతం కన్నడం,తమిళం, తెలుగు భాషల్లో నటిస్తూ బిజీగా ఉన్నారీ భామ. నిజం చెప్పాలంటే తమిళంలో రుక్మిణీవసంత్‌కు ఇంకా సరైన హిట్టు పడలేదు. విజయ్‌సేతుపతికి జంటగా ఏస్ అనే చిత్రం ద్వారా ఈ అమ్మడు కోలీవుడ్‌కు ఎంట్రీ ఇచ్చారు. ఆ తర్వాత శివకార్తికేయన్ సరసన మదరాసి చిత్రంలో నటించారు. ఈ రెండు చిత్రాలు ఆశించిన విజయాలను అందుకోలేకపోయాయి. అయినప్పటికీ రుక్మిణీ వసంత్‌కు పలు భాషల్లో అవకాశాలు వస్తూనే ఉన్నాయి. ఇంతకుముందు కన్నడంలో రిషబ్‌శెట్టితో కలిసి నటించిన కాంతార చాప్టర్--1 చిత్రం బాలీవుడ్ వరకు తీసుకెళ్లింది. దీంతో అభిమానులు ఆమెను నేషనల్ క్రష్ గా పిలుచుకుంటున్నారు. ప్రస్తుతంయష్‌తో కలిసి నటించిన కన్నడ చిత్రం టాక్సిక్ త్వరలో ఆల్ ఇండియా స్థాయిలో విడుదలకు సిద్ధమవుతోంది.

అదేవిధంగా తెలుగులో జూనియర్ ఎన్టీఆర్ జంటగా నటించే అవకాశాన్ని దక్కించుకున్నారు. వీటితోపాటు తమిళంలో మరో రెండు కొత్త చిత్రాలు వరించినట్లు తాజా సమాచారం. రుక్మిణీవసంత్ మోడలింగ్ రంగం నుంచి వచ్చారన్నది చాలా మందికి తెలిసుండదు. కాగా మోడలింగ్, సినిమా రంగం గురించి ఇటీవల ఈమె పేర్కొన్న విషయం ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది.

అందులో సినిమాల్లో నటీనటులు పంచ్ డైలాగులు చెప్పి, యాక్షన్ సన్నివేశాల్లో నటించి మేనేజ్ చేయవచ్చు, అయితే మోడలింగ్ రంగంలో అలాంటిఅవకాశం ఉండదు. ఒక మాట కూడా మాట్లాడకుండా భావాలను, అభినయాన్ని ప్రదర్శించాల్సి ఉంటుంది. ఇదే మోడలింగ్ సుందరీమణులకు పెద్ద సవాల్. ఇప్పటి వరకు నేను సినిమా రంగంలో నేర్చుకుంటున్న విషయం ఇదే అని రుక్మిణీ వసంత్ పేర్కొన్నారు.

## కేన్స్‌లో మరోసారి మెరవనున్న ఐశ్వర్య రాయ్..

రూమర్లకు చెక్ పెట్టిన మాజీ ప్రపంచ సుందరి! ప్రపంచ సినీ అభిమానుల దృష్టిని ఆకర్షించే ప్రతిష్ఠాత్మక కేన్స్ చలనచిత్రోత్సవం ప్రతి ఏడాది ప్రత్యేకఆకర్షణగా నిలుస్తుంది. ఈవేడుకల్లో బాలీవుడ్ స్టార్ నటి ఐశ్వర్య రాయ్ బచ్చన్ ఎప్పుడూ తన ప్రత్యేక శైలి, అద్భుతమైన దుస్తులతో అందరిదృష్టిని ఆకర్షిస్తూ ఉంటారు. అయితే ఈసారి ఆమె కేన్స్ వేడుకలకు హాజరుకావడం లేదంటూ గత కొద్ది రోజులుగా సామాజిక మాధ్యమాల్లో పలు వార్తలు వైరల్ ప్రపంచ సినీ అభిమానుల దృష్టిని ఆకర్షించే ప్రతిష్ఠాత్మక కేన్స్ చలనచిత్రోత్సవం ప్రతి ఏడాది ప్రత్యేక ఆకర్షణగానిలుస్తుంది. ఈ వేడుకల్లో బాలీవుడ్ స్టార్ నటి ఐశ్వర్య రాయ్ బచ్చన్ ఎప్పుడూ తన ప్రత్యేక శైలి, అద్భుతమైన దుస్తులతో అందరి దృష్టిని ఆకర్షిస్తూ ఉంటారు. అయితే ఈసారి ఆమె కేన్స్ వేడుకలకు హాజరుకావడం లేదంటూ గత కొద్ది రోజులుగా సామాజిక మాధ్యమాల్లో పలు వార్తలువైరల్ అయ్యాయి. ఈ ప్రచారంతో అభిమానుల్లో నిరాశ నెలకొనగా, ఇప్పుడు ఆ ఊహాగానాలకు ఐశ్వర్య స్వయంగా తెరదించారు. తాజాగా ఆమె తన కుమార్తెతో కలిసి ఫ్రాన్స్‌కు బయల్దేరినట్లు సమాచారం . దీంతో కేన్స్ చలనచిత్రోత్సవం చివరి రోజు కార్యక్రమాల్లో ఆమె పాల్గొననున్నట్లు స్పష్టత వచ్చింది. ఈ వార్తతో అభిమానుల్లో మళ్లీ ఉత్సాహం నెలకొంది. ప్రతీ ఏడాది ఒక ప్రముఖ అంతర్జాతీయ బ్రాండ్ తరఫున కేన్స్ వేదికపై సందడి చేసే ఐశ్వర్య, ఈసారి ఆ బ్రాండ్‌కు సంబంధించిన ప్రచార కార్యక్రమాల్లో కనిపించకపోవడంతో అనేక సందేహాలు వ్యక్తమయ్యాయి. ఆమె స్థానంలో బాలీవుడ్ నటి అలియా భట్ పాల్గొననున్నారంటూ కూడా వార్తలు వినిపించాయి. దీంతో ఐశ్వర్య అభిమానులు నిరాశ వ్యక్తం చేశారు. అయితే తాజాగా ముంబయి విమానాశ్రయంలో ఐశ్వర్య కనిపించడంతో ఆ వార్తలకు పూర్తిగా తెరపడింది. ఇప్పుడు ఆమె కేన్స్ రెడ్ కార్పెట్‌పై ఎలాంటి రూపంలో కనిపించనున్నారనే ఆసక్తి అభిమానుల్లో పెరిగింది. గతంలో ఎన్నో సందర్భాల్లో తన వినూత్నమైన ఫ్యాషన్ ఎంపికలతో ఆమె ప్రత్యేక గుర్తింపు సంపాదించారు. 2002లో తొలిసారిగా కేన్స్ చలనచిత్రోత్సవా నికి హాజరైన ఐశ్వర్య అప్పటి నుంచి ప్రతి ఏడాది తన ప్రత్యేక శైలితో ఆకట్టుకుంటూనే ఉన్నారు. ముఖ్యంగా గతేడాది భారతీయ సంప్రదాయానికి ప్రతీకగా చీరలో కనిపించిన ఆమె అందరి ప్రశంసలు అందుకున్నారు. నుదుటిపై సింధూరంతో కనిపిస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.




## ఆ భయాన్ని పూర్తిగా జయించా : రష్మిక



నేషనల్ క్రష్ రష్మిక మందన్న ప్రస్తుతం రవీంద్ర పుల్లె దర్శకత్వంలో 'మైసా'అనే చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా షూటింగ్ ఇటీవల కొచ్చిలోని దట్టమైన అడవుల్లో జరిగింది. సాధారణంగా రష్మికకు 'అక్రోఫోబియా' (ఎత్తులంటే భయం) ఉంది. అయితే,ఈ సినిమా కారణంగా ఆ భయాన్ని అధిగమించానని చెబుతోంది రష్మిక. ఈ మేరకు ఇన్‌స్టాతో ఓసుధీర్ఘమైన పోస్ట్ పెట్టింది. 'కొచ్చిలో ఉన్న రోజులు ఎన్నో జ్ఞాపకాలను మిగిల్చాయి. అడవులు, కీటకాలు, జలపా తాలు, ట్రెక్కింగ్‌లు, వర్కౌట్లు, వర్షాలు.. ఇలా ప్రతిదీ ఒక అనుభవం. నాకు ఎత్తులంటే చాలా భయం. ఇక్కడ ఆ భయాన్ని పూర్తిగా జయిం చాను. మోకాళ్లకు గాయాలైనా పట్టువదలకుండా పోరాడటం నాకు కొత్త శక్తిని ఇచ్చింది. ఉదయాన్నే అలారం మోగగానే నిద్ర లేవడం నుంచి, ఎంతో ఇష్టమైన పళం పూరీలు కడుపునిండా తినడం వరకు ప్రతి క్షణాన్ని ఆస్వాదించాను' అంటూ కొచ్చిలో దిగిన ఫోటోలను ఇన్‌స్టాలో షేర్ చేసింది. కాగా, ఈ సినిమాలో కీలకమైన ఓ యాక్షన్ సీక్వెన్స్ కోసం రష్మిక ఎలాంటి డూప్ లేకుండా ఏకంగా 80 అడుగుల ఎత్తు నుంచి దూకి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ సాహసోపేతమైన ఫీట్ చేస్తున్న సమయంలో రష్మిక కాళ్లు, చేతులకు గాయాలయ్యాయి. అయినప్పటికీ, ఆమె ఏమాత్రం విరామం తీసుకోకుండా పట్టుదలతో షూటింగ్‌లో పాల్గొన్నారని దర్శకుడు ఓ ఇంటర్వ్యూలో చెప్పాడు.

## జి.డి. నాయుడు బయోపిక్‌లో మాధవన్..



ఈ చిత్రానికి సంబంధించిన సరికొత్త అప్‌డేట్‌ను మేకర్స్ సోషల్ మీడియా వేదికగా విడుదల చేశారు. భారతదేశ పారిశ్రామిక రంగాన్ని మలుపు తిప్పిన గొప్ప ఆవిష్కర్త, 'ఎడిసన్ ఆఫ్ ఇండియా'గా పిలవబడే గోపాలస్వామి దొరైస్వామి నాయుడు జీవిత కథ ఆధారంగా తెరకెక్కుతున్న ఈ సినిమాను జూలై 17, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. తెలుగుతో పాటు తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో ఈ చిత్రం రిలీజ్ కానుంది. ఈభారీ ప్రాజెక్ట్‌లో మాధవన్‌తో పాటు సత్యరాజ్, జయరామ్, ప్రియమణి, దుషారా విజయన్, తంబి రామయ్య, వినయ్ రాయ్, యోగి బాబు వంటి సౌత్ సినిమాకు చెందిన పలువురు ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# మంచినీటి ఊటలు.. పర్యావరణహిత గ్లేసియర్స్



జీవులకు ప్రాణాధారం జలం. భూగృహంపై జీవకోటి ఉనికికి కారణం ద్రవరూపంలో ఉన్న నీరు మాత్రమే. అతి ముఖ్య సార్వత్రిక ద్రావణిగా జలధారలు భూఉపరితలంపై నిరంతరం ప్రవహిస్తానే ఉన్నాయి. భూమిపై ఉన్న జల సంపదలో అత్యధిక మొత్తం సముద్ర జలం రూపంలో లేదా హిమానీనదాలు లేదా గ్లేసియర్స్ రూపంలో ఉండడంతో పాటు కేవలం 3 శాతం మాత్రమే మంచి నీటి జలంగా మానవాళికా అందుబాటులో ఉంటున్నది. ప్రపంచవ్యాప్తంగా మానవాళి తీవ్రమైన నీటి కొరత లేదా నీటి ఒత్తిడిని అనుభవిస్తున్నది. నేడు మార్కెట్‌లో నీటిని పాల వలె అధిక ధరలకు కొనుక్కోవలసిన అగత్యం ఏర్పడింది. రానున్న కొన్ని దశాబ్దాల్లో నీటి కొరత ఎక్కువై దేశాలు, ప్రాంతాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొనే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రపంచ జనాభాలో దాదాపు 2.2 బిలియన్ల ప్రజలకు సురక్షిత నీరు అందడం లేదు. రాను రాను నీటి కొరత పెరిగి గొంతులు ఎండిపోయే ప్రమాదం కూడా ఏర్పడనుందని అర్థం అవుతున్నది. మంచి నీటి వనరుల్లో నదులు, చెరువులు, సరస్సులు, వాగులు వంకలు, భూగర్భ జలాలు లాంటి నీటి నిల్వలు వస్తాయి. ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు-6 ప్రకారం "2030 నాటికి అందరికీ నీరు - పారిశుద్ధ్యం" అనే లక్ష్యం సుసాధ్యం అయ్యేట్లుగా కనిపించడం లేదు. పెరుగుతున్న జనాభా, వ్యవసాయ - పరిశ్రమలకు నీటి అవసరాలు పెరగడంతో రానున్న రోజుల్లో ప్రపంచ మానవాళి నీటి ఒత్తిడి సంక్షోభంలో పడే విధంగా కనిపిస్తున్నది. తాగు నీరు, సాగు నీరు, పరిశ్రమలు, జన విద్యుత్ కేంద్రాలు, ఉత్పత్తి రంగాలు జల వనరులను అత్యధికంగా వినియోగించుకుంటున్నాయి. ప్రాణికోటి మనుగడకు కారణమైన నీటి కొరతను అధిగమించడానికి ప్రజలకు నీటి ఆవశ్యకత పట్ల తగు అవగాహన పెంచాల్సిన అవసరం ఏర్పడుతున్నదని గమనించిన ఐరాస ప్రతి ఏట 22 మార్చిన "ప్రపంచ నీటి దినోత్సవం లేదా వరల్డ్ వాటర్ డే"ను 1993 నుంచి పాటించుట ఆనవాయితీగా మారింది. నేటి పర్యావరణ కాలుష్యం, వాతావరణ ప్రతికూల మార్పులు, కార్బన్ ఉద్గారాల పెరగడం, హరిత గృహ వాయువులు అధికం కావడం, భూతాపం పెరగడం లాంటి కారణాలతో హిమానీనదాలు లేదా గ్లేసియర్లు వేగంగా కరుగుతూ తరుగుతూ రానున్న ప్రమాద హెచ్చరికగా మారనున్నాయి. గ్లేసియర్లు వేగంగా కరగడం వల్ల సముద్ర మట్టాలు పెరగడం జరిగి మానవాళికా మరో ప్రమాద ఘంటికలు మోగించే అవకాశాలు కూడా కనిపిస్తున్నాయి. హిమానీనదాల పరిరక్షణ కేంద్రంగా నేటి మానవాళి తన దృష్టిని పెట్టవలసి ఉందనే విషయాన్ని పరిగణలోకి తీసుకొని 2026 ప్రపంచ నీటి దినం ఇతివృత్తంగా "వాటర్ అండ్ జెండర్ - నీటి ప్రవాహంతో లింగ సమానత్వం" అనబడే అంశం కేంద్రంగా అవగాహన కలిపించడం జరుగుతున్నది.

హిమానీనదాల పరిరక్షణే ఏకైక లక్ష్యంగా చేసుకొని 2025 ఏడాదిని "అంతర్జాతీయ హిమానీనదాల సంవత్సరం"గా కూడా ప్రకటించు తగు ప్రచార కార్యక్రమాలను నిర్వహించుటకు భారీ ఏర్పాట్లు చేయడం జరిగింది. అదే విధంగా ప్రప్రథమంగా 2025, మార్చి 21న "ప్రపంచ గ్లేసియర్స్ దినం" కూడా నిర్వహించడం జరిగింది. క్రియోస్పియర్, వాతావరణ మార్పులు, నీటి చక్రం, ఆర్థికాభివృద్ధి, పర్యావరణం, పౌర సమాజాల మధ్య నెలకొని ఉన్న సంబంధాలను ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతున్నది. నీరు ద్రవ రూపంలో కాకుండా ఘన మంచు రూపంలో అధికంగా ఉన్నపుడు దాని ప్రతికూల ప్రభావం భూమిపై పడుతుంది. దీనితో పాటు 2025-34 దశాబ్దాన్ని కూడా "క్రియోస్పియరిక్ సైన్సెస్ చర్యల దశాబ్దం"గా ప్రకటించడం జరిగింది. ఇదే క్రమంలో నీరు - పారిశుద్ధ్యాలకు సంబంధించిన నివేదికను "వాటర్ టవర్స్ : మౌంటేన్స్ అండ్ గ్లేసియర్స్" అనబడే పేరుతో విడుదల చేయడం జరిగింది. భూతాపం పెరిగిన కొద్ది హిమానీనదాలు క్రమంగా, వేగంగా కరుగుతూ తరిగిపోతున్నాయి. అధిక మొత్తంలో హిమానీనదాలు కరిగితే వరదలు, కొండచరియలు విరిగి పడడం, సముద్ర మట్టాలు పెరగడం, కరువు కాటకాలు రావడం, జీవ వ్యవస్థల్లో లోపాలు జరగడం లాంటి ప్రతికూలాలు అనుభవంలోకి వస్తాయి. 2023లో గ్లేసియర్స్ కరగడం వల్ల 600 గీగాటన్నుల నీరు వ్యర్థంగా ప్రవహిస్తున్నది. భూగోళంపై ఉన్న మంచి నీటిలో 70 శాతం వరకు మంచు రూపంలోనే ఉంటున్నది. గ్లేసియర్స్ కరగడంతో 1900 నుంచి నేటి వరకు దాదాపు 20 సెమీ సముద్ర మట్టం పెరగడం గమనించారు. భూతాపాన్ని తగ్గిస్తేనే గ్లేసియర్స్ కరిగే వేగం అదుపు చేయబడి ఉంటుందని తెలుసుకోవాలి. వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ నివేదిక "సహజ వనరుల కొరత" ఆధారంగా విడుదల చేయబడింది. రానున్న రోజుల్లో అతి ముఖ్యమైన కొరత ప్రమాదాల్లో 4వ స్థానం నీటి ఒత్తిడి గుర్తించబడింది.

నీరు తాగడానికి, పారిశుద్ధ్యానికి, వ్యవసాయానికి, పరిశ్రమలకు మాత్రమే కాకుండా పర్యావరణ సమతుల్యత కాపాడడంలో కూడా ఉపయోగపడుతుంది. ప్రపంచ నీటి దినం వేదికగా నీటి వనరులను కాపాడడంతో పాటు హిమానీనదాల వేగవంతమైన కరగడాన్ని కూడా తగ్గించడానికి ప్రజలకు పలు మార్గాల్లో ప్రచారాలు పెద్ద ఎత్తున నిర్వహించాల్సింది ఉన్నది. సహజ వనరైన నీటిని కంటికి రెప్పలా కాపాడుకుంటూ, నీటిని ఆదా చేస్తూ, హిమానీనదాలను రక్షించుకుంటూ రాబోయే తరాలకు సుజల వాతావరణం కల్పిద్దాం, నీటిని చుక్క చుక్క సద్వినియోగం చేసుకుందాం. నేటి పర్యావరణ కాలుష్యం, వాతావరణ ప్రతికూల మార్పులు, కార్బన్ ఉద్గారాల పెరగడం, హరిత గృహ వాయువులు అధికం కావడం, భూతాపం పెరగడం లాంటి కారణాలతో హిమానీనదాలు లేదా గ్లేసియర్లు వేగంగా కరుగుతూ తరుగుతూ రానున్న ప్రమాద హెచ్చరికగా మారనున్నాయి. ఆదా చేస్తూ, హిమానీనదాలను రక్షించుకుంటూ రాబోయే తరాలకు సుజల వాతావరణం కల్పిద్దాం, నీటిని చుక్క చుక్క సద్వినియోగం చేసుకుందాం.

Printed by Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY,
Printed at and Published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY.